ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

మంగళవారం 16, జులై 2024 16 పేజీలు




# పరిమళించిన మానవత్వం



16వ పేజీలో...

- -నిండు గర్భిణీకి పోలీసుల సాయం
- -వాగులు, వంకలు దాటుతూ జడ్డీ కట్టి.. మూడు కిలోమీటర్ల అడవిలో నడక
- -హాస్పిటల్‌కు తరలింపు..
- తల్లీ, బిడ్డ క్షేమం..
- -శభాష్ పోలీసు అంటూ ఆదివాసీల ఆనందం

# రేషన్ కార్డు ఉంటేనే.. రుణమాఫీ

- రూ.6123.93కోట్ల రుణమాఫీ
- రేషన్‌కార్డుతో కొత్త మెలిక
- ఉమ్మడి కుటుంబంలో ఉన్న రైతులకు నష్ట దాయకం

## ఉమ్మడి జిల్లాలో 5,58, 221 మంది రైతులు





2వ పేజీలో...

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు ఎట్టకేలకు రైతు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. 2018 డిసెంబర్ నెల నుంచి 2023 డిసెంబర్ 9 మధ్య బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని పేర్కొంది. అలాగే రైతు రుణమాఫీకి ప్రామాణికంగా రేషన్‌కార్డును తీసుకుంటామని ప్రకటించడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఖమ్మం జిల్లాలో 3లక్షల73వేల187 మంది రైతులు 4307.58కోట్ల రుణాలను పొంది ఉన్నారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,85,034 మంది రైతులు 1,816.35కోట్ల రుణాలను తీసుకున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 5,58,221 మంది రైతులకు రూ.6,123.93కోట్ల రుణమాఫీ కానుంది.

# ఇదేనా.. ప్రజా పాలన!



- తుస్సుమన్న ఆరు గ్యారెంటీలు...
- ఆరునెలలైనా అమలుకాని వైనం
- వందరోజుల్లోనే అమలు చేస్తామని బీరాలు పలికిన సీఎం, మంత్రులు
- పాలన వదిలేసి ఎమ్మెల్యేలను చేర్చుకునే పనిలో రేవంత్ ప్రభుత్వం
- దుమ్మెత్తి పోస్తున్న ప్రజలు, ప్రతిపక్షాలు
- అభయహస్తం పేరుతో మొండిచెయ్యి...
- సంక్షేమాన్ని మరిచి చోద్యం చూస్తున్న సర్కార్
- రుణమాఫీ కోసం రైతన్నల ఎదురుచూపు
- కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి...!!



మధ్యపేజీలో...

# ఇందిరమ్మ ఇండ్లు వస్తున్నాయి



- తొలి విడత ఉమ్మడి జిల్లాకు 35వేల ఇండ్లు
- సొంతంగా 100గజాల జాగా ఉన్నవారికి శుభవార్త

మధ్యపేజీలో...

ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:
సొంతంగా ఇండ్ల స్థలం కలిగిన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేసేందుకు కార్యచరణను సిద్ధం చేసింది. ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయనుంది. ఒక్కో ఇంటికి 5లక్షల రూపాయలు మూడు దఫాలుగా లబ్దిదారులకు ప్రభుత్వం చెల్లించేందుకు సిద్దమైంది.

# ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

ఖమ్మం,జులై 15, ప్రభాతవార్త:
ప్రజావాణి పిర్యాదులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి వెను వెంటనే దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశించారు. ఎంతో దూరం నుంచి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తూ వస్తున్న బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.



16వ పేజీలో...

# రేషన్‌కార్డు ఉంటేనే రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇవ్వటమే కాకుండా, మానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఈ రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకుంది. ప్రస్తుత సీజన్‌లో ఉమ్మడి జిల్లాలో 44 మండలాల్లోని రైతులు పలు రకాల పంటలను సాగు చేస్తున్నారు. రైతులు బ్యాంకుల్లో బకాయిలు ఉండటంతో కొత్త రుణాలు ఇవ్వకపోవడంతో వడ్డీ వ్యాపారులను ఆశ్రయించారు. విత్తనాలు, దుక్కులు దున్నించుకోవడం, కూలీలకు అయ్యే ఖర్చుకోసం ప్రవైట్ వడ్డీ వ్యాపారులను అధిక వడ్డీలకు ఆశ్రయించారు. ఈ పథకం వర్తింపువల్ల బ్యాంకులు తక్షణమే తిరిగి రుణాలు ఇచ్చే అవకాశం ఉంది. దీంతో రైతులు పంటలకు ఈ రుణాలు ఉపయోగపడనున్నాయి. గతంలో కేసీఆర్ ప్రభుత్వం లక్ష రుపాయల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించినప్పటికి పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయింది. బ్యాంకులు నుంచి తెచ్చుకున్న అసలుకు వడ్డీ కలిపి రుణభారం రెట్టింపయి రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ దశలో ఏకకాలంలో 2లక్షలు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం జిల్లాలో పత్తి పంటతో పాటు వరి, మొక్కజొన్న, జొన్న, మిరప, కంది, పచ్చపెసర పలు ప్రాంతాల్లో చెరుకు పంటలను సాగు చేస్తున్నారు. బ్యాంకుల నుంచి తిరిగి రుణాలు పొందే అవకాశాలు ఉన్నందున కొత్త మేరకు రైతులకు కష్టాలు తీరినట్లేనని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**– రేషన్ కార్డు ప్రమాణికంతో రైతుల్లో ఆందోళన –**

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీకి ప్రధానంగా ప్రమాణికంగా రేషన్‌కార్డును ఏర్పాటు చేసింది. రేషన్‌కార్డులో ఇంటి యజమాని పేరుతో పాటు జీవితభాగస్వామి పిల్లలు పేర్లు కూడా నమోదై ఉండాలని ప్రభుత్వం ఆలోచన. కాని గత పదేండ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014 నుంచి ఇప్పటి వరకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదు. పాత రేషన్‌కార్డులే ఇప్పటికి పనిచేస్తున్నాయి. పదేండ్ల క్రితం మైనర్‌గా ఉన్న రైతు కుటుంబంలోని పిల్లలు, పెండ్లిళ్ల చేసుకొని పిల్లలను కని వేర్వేరు కుటుంబాలుగా విడిపోయారు. కాని పాత రేషన్‌కార్డులో వీళ్లందరిది ఒకటే కుటుంబంగా కనిపిస్తోంది. విడిపోయి ఉన్న రైతు కుటుంబాల తనకు రుణమాఫీ వర్తించదని ప్రభుత్వం ప్రకటించడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రేషన్‌కార్డు ఆధారంగా కుటుంబంలో ఉన్న ఒక్క యజమానికి మాత్రమే రుణమాఫి వస్తుందని ప్రకటించడంతో మిగిలిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే 2లక్షలకు మించి రుణం ఉన్న రైతులు ఆ మిగిలిన మొత్తాలను బ్యాంకులకు చెల్లించిన తర్వాతనే ఈ రెండు లక్షల రుణమాఫీ వర్తింపచేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో ఆయా రైతుల్లో కూడా ఆందోళన వ్యక్తమవుతోంది. అంతేకాక రైతులు సహకార సంఘాలతో పాటు వేరే బ్యాంకుల్లో రుణాలను పొంది ఉన్నారు. కొన్ని బ్యాంకుల్లో తక్కువ రుణం మరికొన్ని బ్యాంకుల్లో 2లక్షల వరకు రుణం తీసుకొని ఉన్నారు. వీటిల్లో అత్యధిక రుణం ఉన్న బ్యాంకు నుంచి పొందే రుణాన్ని మాత్రమే మాఫీ చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల జిల్లాలోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మున్సిపల్ కమిషనర్ అధికారులతో సమీక్ష



**డివిజన్‌లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**

**మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**

**కార్పొరేషన్, జులై 15, ప్రభాతవార్త:**

నగరంలో శానిటరీ ఎస్సై, ఇంజనీరింగ్ సిబ్బందితో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం సమీక్ష నిర్వహించారు. ప్రతి ఎస్సైపరిధిలో ఉన్న జవాన్ ఎవరైతే పనిచేయరో వారిని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతిఎస్సైని వారి డివిజన్‌లో ఎవరెవరు సరిగా పనిచేయని జవాన్ ఉన్నారో అడిగి తెలుసుకొని రాసుకోవడం జరిగింది. వారు పద్దతి మార్చుకోవాలని లేకపోతే అట్టి జవాన్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ప్రతిజవాన్ ఏ టైంకి వస్తున్నారు ఈ రోజు ఎక్కడ పని చేస్తున్నారు అనేది మానిటరింగ్ చేయాలని ఎస్సైల్ని ఆదేశించడం జరిగింది. ఒకవేళ ఎవరైనా జవాన్ సరిగా పనిచేయని వారిపేర్లను తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా ఎస్సైలకు చెప్పడం జరిగింది. శానిటేషన్ స్పెషల్ ఐదు రోజుల్లో ఎక్కడైతే నీరు ఆగి పిచ్చి చెట్లు మొలసి ఉన్నవో అక్కడ స్పెషల్ డ్రైవ్ క్రింద శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగాఎక్కడైతే కాలువలు శుభ్రంగా లేవో పిచ్చిమొక్కలు ఎక్కువగా ఉన్నాయో అక్కడ మనుషులతో పనికాకపోతే జెసిబిలతో పనిచేయాలని చెప్పడం జరిగింది. వర్షాకాలం అయినందున ఎక్కడ నీరు ఆగకుండా చర్యలు చేపట్టాలని ఎక్కడైనా నీరు పోని యెడల ఆ నీరు ఎందుకు పోవడం లేదు ఇంజనీరింగ్ విభాగం శానిటేషన్ విభాగం వాళ్లు టౌన్ ప్లానింగ్‌వాళ్లు కలిసి ఆ నీరు పోవడానికి ఏం చేయాలో కోఆర్డినేట్ చేసుకొని పనిచేయాలని తెలిపారు. డివిజన్‌లో ఫాగింగ్ వర్కర్క్ ఎంత మంది ఉన్నారు, ఎప్పుడెప్పుడు ఫాగింగ్ వర్కర్స్ అందరూ కంపల్సరిగా డివిజన్‌లో ఫాగింగ్ చేసేలా చర్యలు చేపట్టాలని ఎస్ఐలని ఆదేశించడం జరిగింది. డెంగ్యూ వచ్చిన ప్రదేశాలలో ఫాగింగ్‌తో పాటు స్ప్రేచికారి కూడా చేయించాలని చెప్పడం జరిగింది. అంతే నీరు ఆగిన గుంటల్లో ఆయిల్‌బాల్స్ వేయాలని ఇంట్లో నీళ్ల ఎక్కువ రోజులు ఉన్న యెడల వాటిలో కూడా కొబ్బరినూనె చుక్కలు వేసేలా చూడాలని గత సంవత్సరం ఎక్కడైతే డెంగ్యూకేసులు వచ్చాయో అక్కడ గుర్తించి ఆ ప్రదేశాన్ని శుభ్రంగా ఉన్నాయో లేవా చూడాలని ఒక వేళ శుభ్రంగా లేని యెడల శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని కమీషనర్ చెప్పడం జరిగింది. ప్రతి డివిజన్ ట్రాక్టర్‌కి ఆటోకి అనౌన్స్ చేయడానికి మైక్‌లు ఉన్నాయా లేవా అని అడగడం జరిగిందని ఈ ట్రాక్టర్ కైనా ఆటోకైనా మైకులు పనిచేయని వాటిని తక్షణమే రిపేరు చేసేలా చూడాలని ఏఎంసిని ఆదేశించడం జరిగింది. ఆ మైకుల్లో శానిటేషన్ అనౌన్స్‌మెంట్‌తో పాటు డెంగ్యూపైన అవగాహన కల్పించేలా వారుప్రదేశాన్ని వారు శుభ్రపరుచుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కమీషనర్‌గా నేను ఎప్పుడైనా డివిజన్‌లో ఆకస్మాత్తుగా తనిఖీ చేస్తానని చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరు తమ ఉద్యోగాన్ని ఒక బాధ్యతగా నిర్వహించాలని సూచించారు.

# లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి



**ఈఎస్ఐ, పిఎఫ్‌లకు వేతన పరిమితిని పెంచాలి**

**భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు డిమాండ్**

**కార్పొరేషన్, జులై 15, ప్రభాతవార్త:**

భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర కమిటి సమావేశం సోమవారం ఖమ్మం నగరంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అద్యక్షులు వి.కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.కృష్ణ, కె.సూర్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దేశంలో మోడీ ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని వాటికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించాలని ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న పనిచేస్తున్న వారికి బేసిక్‌పేను నిర్ణయించాలని దానిపైన వేతన పెంపుదల చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితి కేజీబీవీ హాస్పిటల్స్ తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎల్ పద్మ,ఏ.నరేందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు జి.రామయ్య, కె.రాజన్న, వెంకటేష్‌లతో పాటు రాష్ట్ర కమిటి సభ్యులు కె.రవి, యాకుబ్‌షావళి, మధుసూదన్‌రెడ్డి, వి.ప్రవీణ్, సూర్యం, వెంకన్న, రాజేశ్వర్, జగన్,దేవదానం, సాంబశివుడు, తోకల రమేష్, సూర్యం, హనుమంతు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదులపై డివిజన్లో పర్యటించిన మేయర్

**కార్పొరేషన్,జులై 15, ప్రభాతవార్త:**

నగరంలో 4వ డివిజన్ పాండురంగాపురంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం పర్యటించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణ తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేయాలన్నారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారా లేదా అని మలేరియా అధికారులను అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ జ్వరాలకు కారణమయ్యే దోమల నివారణకు ఖాళీ డబ్బాలు, టైర్లు, కొబ్బరి బొండాలు,ఇళ్లలోని గాబులు, వాడని కూలర్లు, బకెట్లలో నీరు నిల్వ చేయకుండా ప్రజలను చైతన్యపర్చాలని దోమల నివారణకు ప్రతిరోజు సాయంత్రం ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. గతంలో డెంగ్యూ జ్వరాలు ప్రబలిన ప్రాంతాలకు వెళ్లి ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

ఇటీవల డెంగ్యూ జ్వరం తగ్గిన బాధితురాలైన శ్రీలక్ష్మి నివాసంకి వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీ స్థలాల యజమానులకు సమాచారాన్ని అందించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, డా.బాలకృష్ణ, సీనియర్ ఎంటమాలజిస్ట్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ షేక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర పాలక సంస్థ ఉద్యోగి మృతి

**కార్పొరేషన్, జులై 15, ప్రభాతవార్త:**

ఖమ్మం నగర పాలక సంస్థ ఉద్యోగి కందుకూరి రాము (48) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 43వ డివిజన్ మేకల బండ పార్కు సమీపంలోని వారి నివాసంలో రాము భౌతికకాయాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళిలు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ప్రభుత్వ తరపు నుంచి రావాల్సిన రాయితీలన్ని త్వరగా అందించాలని అధికారులకు ఆదేశించారు.

# ప్రజావాణి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**కార్పొరేషన్, జులై 15, ప్రభాతవార్త:**

నగరంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 27 వినతులు రాగా వాటిని తక్షణమే పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. మొత్తం, రెవిన్యూ, టౌన్ ప్లానింగ్, బర్త్ అండ్ డెత్ శానిటేషన్ మీద వినతలు రాగా ఆ వినతులను సంబంధిత అధికారులకు ఇచ్చి త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# మరణించిన కుటుంబాలను పరామర్శించిన కందాళ

**ఖమ్మం రూరల్, జులై 15, ప్రభాతవార్త:**

ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం గ్రామంలో ఇటీవల మరణించిన మిట్ట సుదర్శన్‌రెడ్డి , మామిళ్ల రాంరెడ్డి, కోనకళ్ల చిన్నారావు, పోలిశెట్టిగూడెంలో షేక్ చత్తాభీ, గోళ్లపాడులో కొండం వీరబాబు గొల్లగూడెంలో గణపారపు వీరభద్రం చిత్రపటాలకు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సోమవారం పూలమాలలువేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం గుండాల తండా నందు ఏదులాపురం సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్ నాయక్‌ను పరామర్శించి తల్లి సోని చిత్రపటానికి నివాళులర్పించారు.

# ఆర్థిక చేయూత

**ఖమ్మం రూరల్, జులై 15, ప్రభాతవార్త:**

ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామంలో ఓసి బజార్‌కు వెళ్లేదారి అంతా బురదమయం కావటంతో తమ సొంత డబ్బులతో సోమవారం ఖమ్మంజిల్లా యువజన నాయకుబు అంబటి ఈశ్వర్ మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వరసగా వర్షాలు రావటంతో ఓసి బజార్‌కు వెళ్లే దారి ఇంతకు ముందే గుంతలు గుంతలుగా ఉండటం వల్ల రోడ్డు అంత వర్షపు నీరు నిలిచి బురదమయంకావటం తన సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేయించటం జరిగిందన్నారు. ఆదివారం వర్షాలతో బాధపడుతున్న వృద్దులకు దుప్పట్లను దోమతెరలు పంపిణీ చేశారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన సాయశక్తులతో కృషి చేస్తానన్నారు.

# సాయినాథునికి భస్మంతో అభిషేకం

**అఘోర పాశుపత మృత్యుంజయ హోమం**

**ఖమ్మం కల్చరల్, జులై 15, ప్రభాతవార్త:**

గురుపౌర్ణమి వేడుకల సందర్బంగా నగరంలోని గాంధీచౌక్ శ్రీ వర ప్రధాత షిర్డీ సాయి మందిరంలో సోమవారం 5వరోజు ఉదయం గణపతిపూజ, మంటప ఆరాదనతో మొదలై శ్రీసాయినాథునికి భస్మంతో అభిషేకం అఘోర పాశుపత మృత్యుంజయ హోమం నిర్వహించారు. నెల్లూరు వాస్తవ్యులు కర్లపూడి కృష్ణగారిచే బాబా ప్రవచనములు అనంతరం సాయి హారతులు, నీరాజన మంత్ర పుష్పము, చతుర్వేదస్వస్తి, పవళింపుసేవ చేశారు. ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్‌రావు, పొట్టి ప్రసాద్, కాకరపర్తి సూరి, భజన నాగేశ్వరరావు, సాయినాథుని భక్తులు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రసాదానికి బియ్యం బస్తాల వితరణ

**కార్పొరేషన్, ప్రభాతవార్త**

స్థానిక అల్లీపురం రోడ్డులో గల శివసాయి మందిరంలో వాసవి క్లబ్ సాయి గణేష్ నగర్ బోనకల్ రోడ్డు అధ్యక్షులు వీఎన్ కెసీజీఎఫ్ రాయపుడి ఫణిరాజ్ కుమార్ ఆధ్వర్యంలో జోన్ చైర్మన్ విఎన్ కెసీజిఎఫ్ ఓంకార్, తేలుకుంట్ల శ్రీనివాస్, చేడే వెంకటేశ్వరరావు తలో బియ్యం బస్తా ప్రసాద నిమిత్తం వితరణగా అందజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వీఎన్ డైమండ్ కేసీజీఎఫ్ శ్రేయోభిలాషి కడవెండి శ్రీనివాస్ సమక్షంలో బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ తేలుకుంట్ల ఓంకార్, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, డోకుపర్తి నాగేశ్వరరావు, యుగంధర్, నరేంద్ర, కొడుమూరు మోహన్‌రావు, చేడే కిరణ్‌కుమార్, ఆలయ సెక్రటరీ ట్రెజరర్, ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురంలో ప్రశాంతంగా ప్రజాభిప్రాయ సేకరణ

## భూక్యా వీరన్నకు సంత నిర్వహణ బాధ్యతలు అప్పగింత

కామేపల్లి, జూలై 15 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పండితాపురం శ్రీకృష్ణప్రసాద్ పశువుల సంత ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. సంత వేలం పాటలో ఎక్కువ పాడిన భూక్యా వీరన్నకు సంతను అప్పగించే విషయమై ఎంపీడీవో, ఆ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ జి.రవీందర్, పంచాయితీ కార్యదర్శి గుగులోత్ నెహ్రు సోమవారం సంత భవనంలో గ్రామ సభ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ నెల 1న నిర్వహించిన వేలం పాటలో భూక్యా వీరన్న రూ.1,46,10,000లు వరకు పాడారు. మరో ఇద్దరు బానోత్ శంకర్, బోడా శ్రీనులు పాట పాడకుండా ఆగిపోయారు. దీంతో మద్దతు ధర



రూ.1,80,76,646లకు క్రాస్ కాలేదని అధికారులు పాటను నిలిపి వేశారు. దీంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామస్తుల నుండి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. గ్రామ సభ ద్వారా చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో హాజరైన వారిలో ఎక్కువ మంది వీరన్నకు సంత నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని కోరడంతో వేలంలో హెచ్చు పాట దారుడు భూక్యా వీరన్నకు సంత నిర్వహణ బాధ్యతలను అధికారులు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, గ్రామ పెద్దలు తోటకూరి



భద్రయ్యతో పాటు 327మంది గ్రామస్తులు హాజరైయ్యారు. వారిలో భూక్యా వీరన్నకు సంత ఇచ్చేందుకు ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానించారు. అధికారులు భూక్యా వీరన్నకు రూ.1,46,10,000లకు సంతను అప్పగించారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ బి.తిరుపతిరెడ్డి సారథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ఎంపీవోలు రాజారావు, జీవీఎస్, పంచాయతీ కార్యదర్శులు కే.కోటేశ్వరరావు, పెండ్ర అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రికవరీని నిలుపుదల కాదు... తక్షణం రద్దు చేయాలి

- హామీలు అమలు చేయకుండా కేసీఆర్ ఇచ్చిన పైసలు లాక్కుంటారా..!!- బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమే

- కొంతమంది వృద్ధుల వద్ద చేసిన రికవరీని వెనక్కి ఇవ్వాలి- మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెం అర్బన్, - ప్రభాతవార్త:

కాకులను కొట్టి గద్దలకు పెట్టినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వదిలిపెట్టి వృద్ధులకు ఆసరా కింద కేసీఆర్ ఇచ్చిన సొమ్ములను వసూలు చేసి పనిలో ఉందని, చేతనైతే సాయం చేయాలని కానీ ఇలా రికవరీల పేరుతో అడ్డగోలు నిర్ణయాలు తీసుకొని వృద్ధులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని, రికవరీని నిలుపుదల చేయడం కాదు పూర్తిగా రద్దు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. పింఛన్ రికవరీని తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కేసీఆర్‌కు , మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మికి





పలువురు వృద్ధులు ధన్యవాదాలు తెలిపారు. వృద్ధుల పక్షాన నిలబడి ప్రభుత్వానికి తమ బాధను తెలియజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఎప్పుడు ప్రజల పక్షాన నిలిచిందని, జీవితపు చివరి అంచుల్లో ఉన్న వృద్ధులకు పెద్ద కొడుకులా వృద్ధులకు ఆసరా పింఛన్ ద్వారా చేయూత అందించారన్నారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా వృద్ధుల నోటికాడ కూడు లాక్కునేందుకు చర్యలు చేపట్టడం సిగ్గుచేటని అన్నారు. పింఛన్ రికవరీ తాత్కాలికంగా నిలుపుదల చేయడం కాదు పూర్తిగా రద్దు చేయాలని కోరారు. పింఛన్ రికవరీని తాత్కాలికంగా నిలుపుదల చేయడం కాదని, తక్షణం రద్దు చేసి కొంత మంది వృద్ధులకు రికవరీ చేసిన సొమ్మును తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు.

# అంగన్‌వాడీల సమస్యలపై ఎమ్మెల్యేలు సీఎంకు లేఖలు రాయాలి

- ప్రభుత్వం స్పందించకపోతే పోరాటం ఉధృతం చేస్తాం- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నాలో సీఐటీయూ హెచ్చరిక

కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:

అంగన్‌వాడీ టీచర్లు హెల్పర్లకు నష్టం కలిగించే జీవో నంబర్10ని రద్దు చేయాలని, టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించే విధంగా కొత్త జీవో ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యేలు సీఎంకు లేఖలు రావాలని కోరుతూ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి డిమాండ్ చేశారు. సీఎంతో పాటు మంత్రి సీతక్క, ఐసీడీఎస్ డైరెక్టర్‌కు ఈ విషయంపై విన్నవించాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే



క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ప్రభుత్వం స్పందించకపోతే పోరాటం మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇచ్చిన వాగ్దానాలను కూడా ప్రభుత్వం అమలు చేయని కారణంగానే పోరాటంలోకి రావాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు పోరాటంలోకి రావాల్సి వచ్చిందని పేర్కొందని అన్నారు. ఎమ్మెల్యేలందరూ త్వరలో జరగనున్న అసెంబ్లీ



సమావేశాల్లో కార్మికుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీరన్న, దొడ్డా రవి, భూక్యా రమేష్, కళావతి, రమ్య, భాను, శైలజ, అచ్చమ్మ, పద్మ, లక్ష్మీ,సుజాత, వరలక్ష్మీ, రత్నకుమారి, జుబేదా, నాగమణి, శశికళ, భాగ్యమ్మ, రమా పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

చర్ల, ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ, ఆరు గ్యారెంటీ పథకాలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపంథ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకుడు దాసరి సాయన్న అన్నారు. చర్ల మండల కేంద్రంలోని కామ్రేడ్ డీవీకే భవన్‌లో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం సోమవారం సీనియర్ నాయకులు పాలెం చుక్కయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ .. హామీల అమలుకై జూలై 22న తహసీల్దార్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను విజయవంతం చేయాలని, జూలై 29న కలెక్టరేట్‌ల ముందు జరగనున్న ప్రదర్శనలను, ధర్నాలను జయప్రదం చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు, సానుభూతిపరులకు మండల ప్రజానీకానికి పిలుపునిచ్చారు. అనంతరం సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో చర్ల మండల కార్యదర్శి కొండ కౌశిక్, పార్టీ మండల నాయకులు శిమిడి సుజాత, మెహమూద, చెన్నం మోహన్, ఐఎఫ్‌టీయూ నాయకులు ఎంఎల్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

మధిరరూరల్, జూలై 15, ప్రభాతవార్త:


మధిరలోని ట్యాంక్‌బండ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన సోమవారం చోటుచేసుకుంది. నిధానపురం గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి అనే వ్యక్తి మధిరకు ద్విచక్రవాహనంపై వస్తుండగా ట్యాంక్‌బండ్‌పై మధ్యమార్గంలో ఓ కారు డ్రైవర్ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లక్ష్మారెడ్డిని ఆర్కే పౌండేషన్ సహకారంతో మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బుధవారం తొలి ఏకాదశి

వైరా,జూలై15,ప్రభాతవార్త:

వైరాలోని వరసిద్ధి వినాయక మందిరంలో 17వ తారీఖు బుధవారం తొలి ఏకాదశి రోజు పురస్కరించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నామని వినాయక మందిరం కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. మందిరంలో ఏకాదశి రోజున నూతల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీసాయి వాసవి మహిళా భజన బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. మందిరంలో జరిగే ప్రత్యేక పూజలు అభిషేకాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగాలరని తెలియజేశారు.

## ఆటో, ఆర్టీసీ బస్ ఢీ -ఆటో డ్రైవర్ మృతి







బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొనడంతో ఆటో డ్రైవర్ అక్కడిక్కడే మృతిచెందిన సంఘటన నిపాత గొమ్మూరు ఇసుక ర్యాంపు సమీపంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బూర్గంపహాడ్ మీదుగా భద్రాచలం వెళ్తున్న క్రమంలో భద్రాచలం నుంచి ఆటో డ్రైవర్ శ్రీనివాసరావు (34) బూర్గంపహాడ్ మీదుగా అల్లూరి సీతారామరాజు జిల్లా, కుక్కునూరు మండలం సీతారామనగరం గ్రామానికి వెళ్తున్న ఆటోను పాత గొమ్మూరు ర్యాంపు సమీపంలో ఢీ కొనడంతో ఆటో డ్రైవర్ ఇరుక్కుపోయి అక్కడిక్కడే మృతిచెందాడు. స్థానికులు, పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై రాజేష్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ఆటోలో ఇరుక్కున్న మృతున్ని బయటకు తీసి మండల కేంద్రంలోని ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. మృతుడు చేపల వ్యాపారి. మృతిని భార్య రత్నకుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీఆర్‌టీయూతోనే కార్మికులకు న్యాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ఐటీసీ పీఎస్‌పీడీ భద్రాచలం యూనిట్‌లో త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అనుబంధ యూనియన్ భారత ట్రేడ్ యూనియన్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కోరారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నందిహిల్స్‌లో వారి స్వగృహం నందు జరిగిన ముఖ్యకార్యకర్త సభ్యుల సన్నాహక సమావేశం జరిగింది. రాబోయే ఎన్నికల్లో ఐటీసీలో జరిగే గుర్తింపు ఎన్నికల్లో బీఆర్‌టీయూను ఆదరించాలని కోరారు. అలాగే ఐటీసీలో ఉన్నటువంటి కార్మికుల సమస్యల పట్ల యాజమాన్యంతో మాట్లాడి సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు వెళ్ళాలని సూచించారు. కార్మికుల విశ్వాసం, విధేయత కలిగి ఉండాలని, వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని కోరారు. రానున్న రోజుల్లో ఐటీసీలో బీఆర్‌టీయూ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ పీఎస్‌పీడీ బీఆర్‌టీయూ అధ్యక్షుడు సానికొమ్ము శంకర్‌రెడ్డి, ఐడీయల్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరి మహ్మద్ సాబీర్‌పాషాతో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## అర్హులకు పథకాలు వర్తించేలా కృషి చేస్తాం

భద్రాచలం, ప్రభాతవార్త :



అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని ఐటిడిఏ ఏపీవో (జనరల్) డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో నిర్వహించిన గిరిదర్బార్‌లో ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అధికారిక పనులపై వెళ్ళి అందుబాటులో లేనందున, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. తమ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత తొందరగా అర్హులకు ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన దర్బార్‌లో సమర్పించిన అర్జీలన్ని ప్రత్యేకమైన రిజిష్టర్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసి విడతల వారీగా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, యస్డీసీ ట్రైబల్ వెల్ఫేర్ రవీంద్రనాథ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీటీఆర్‌వో తానాజీ, డీటీఆర్‌వో ఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏసీఎంవో రమణయ్య, ఉద్యానవన అధికారి అశోక్, కొండరెడ్ల అధికారి నరేష్, ఏపీవో పవర్ మునీర్‌పాషా, మిషన్ భగీరథ ఏఈ నారాయణరావు, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, మేనేజర్ ఆదినారాయణ, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, జేడీఎం హరికృష్ణ, హెచ్ఈవో దుర్గయ్య, సిబ్బంది సుగుణ, వరలక్ష్మి, సులోచన, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం బదిలీల ప్రక్రియ పూర్తి

భద్రాచలం, ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేయుచున్న జూనియర్ అసిస్టెంట్లు, నాలుగవ తరగతి సిబ్బందికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బదిలీలు చేయడం జరిగిందని ఆర్‌సీవో గురుకులం ఖమ్మం రీజియన్ వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పీఎంఆర్సీ భవనంలోని సమావేశ మందిరంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఆదేశాల మేరకు కమిటీ సభ్యుల సమక్షంలో గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేయుచున్న జూనియర్ అసిస్టెంట్లు, ల్యాబ్ అసిస్టెంట్లు, మల్టీ పర్పస్ వర్కర్, కిచెన్ సహాయకులకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 శాతం సిబ్బందికి బదిలీలు చేయాల్సి ఉండగా 26 మందిని బదిలీ చేశామని, అందులో జూనియర్ అసిస్టెంట్‌లు 05, ల్యాబ్ అసిస్టెంట్‌లు 07, కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేశామని ఆయన అన్నారు. ఈ బదిలీల ప్రక్రియ ఎటువంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఏవో నరేందర్, పర్యవేక్షకుడు కృష్ణార్జున, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దేవదాస్, గురుకులం సిబ్బంది చంటి, గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించండి

### -ఎమ్మెల్యే కార్యాలయం ముందు అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నా

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::



అంగన్‌వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుతో భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు క్యాంపు కార్యాలయం ముందు భద్రాచలం నియోజకవర్గ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు జిలకర పద్మ మాట్లాడుతూ .. జీవో నెంబర్ 10ను వెంటనే దర్దు చేయాలని, అంగన్‌వాడీ కార్యకర్తలను బలవంతపు పదవి విరమణ ఆపివేయాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ పొందిన అంగన్‌వాడీ కార్యకర్తలకు సగం జీతం పెన్షన్ రూపంలో అందించాలని కోరారు. పెండింగ్ బిల్లుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. అంగన్‌వాడీ ధర్నా విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకుని అంగన్‌వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నారు. అనంతరం సమస్యలపై ఈ నెల 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సంబంధిత కమీషనర్, శిశు సంక్షేమ శాఖ మంత్రికు లేఖ రాసి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. నూతన ప్రభుత్వం దృష్టిలో అంగన్‌వాడీల సమస్యను కూడా ఉందని, ఖచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంగన్‌వాడీ కార్యకర్తలకు న్యాయం చేస్తారని, ఈ విషయంలో ఎమ్మెల్యేగా నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చి నిరసనను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూపట్టణ కన్వీనర్ ఎం.బీ.నర్సారెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం స్వామి, ఎర్రంశెట్టి వెంకట రామారావు, బండారు శరత్‌బాబు, అప్పారి రాము, చుక్క మాధవరావు, నాగరాజు, లక్ష్మణ్, అజయ్‌కుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు నాగశీల, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## వార్త ఎఫెక్ట్

### -పైప్‌లైన్ లీకేజీకు మరమ్మత్తులు

సారపాక, ప్రభాతవార్త :

మండల పరిధిలోని సారపాక ప్రధాన కూడలిలో ఎన్‌హెచ్ రోడ్డుపై మిషన్ భగీరథ నీళ్ల పైపులైన్ లీకై వృధాగా పోతున్న విషయాన్ని ఈ నెల 8వ తేదీన జాతీయ వార్త పత్రికలో ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన మిషన్‌భగీరథ ఏఈ రవితేజ, సారపాక పంచాయతీ కార్యదర్శి మహేష్‌లు సంయుక్తంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి ఆ పైపును డమ్మీ చేసి వేరొక పైపులైన్ ద్వారా పాత సారపాకకు మిషన్ భగీరథ నీళ్ళు అందేవిధంగా మరమ్మత్తులు చేయించారు. ఎక్కువ వ్యయంతో కూడుకున్నప్పటికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రజలకు ఎటువంటి అసౌకర్యంకలుగకుండా నూతన లైన్ ద్వారా పాత సారపాక ప్రజలకు మంచినీరు అందించారు. దీనిపై పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన వార్తా పత్రికకు సకాలంలో స్పందించిన అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా రోటరి క్లబ్ ప్రమాణోత్సవ వేడుక

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



రోటరి క్లబ్ ఆఫ్ భద్రాచలం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం నందు భద్రాచలంలోని జూనియర్ కళాశాల సెంటర్ గల గుప్తా కన్వెన్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, ఇన్స్‌టలేషన్ ఆఫీసర్‌గా రోటరీ మాజీ జిల్లా గవర్నర్ మల్లాది వాసుదేవరావు, గెస్ట్ ఆఫ్ హానర్‌గా రోటరీ డిప్యూటీ గవర్నర్ సాంబశివరావు, ఇన్స్‌టలేషన్ ఆఫీసర్‌గా మాజీ అధ్యక్షుడు పలివెల భూషన్‌రావు హాజరయ్యారు. నూతన అధ్యక్షుడిగా దారా బాలాజీరావు, కార్యదర్శిగా నూకల విద్యాసాగర్, ట్రెజరర్‌గా వందవాసు శ్రీనివాసరావులచే రోటరీ మాజీ జిల్లా గవర్నర్ మల్లాది వాసుదేవరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మాజీ కార్యవర్గం తాజా కార్యవర్గాన్ని బాధ్యతలను అప్పగించారు. నూతన సభ్యులుగా పచ్చినీలం బాలశ్రీకృష్ణమహేంద్ర, తోటమళ్ళ బాలయోగి, డా.సంతోష్, కొండవీటి సందీప్, పోకల మోహన్‌కృష్ణ, మారం వెంకటేశ్వరరెడ్డి, కొదమూరు రామకృష్ణారావు, శేషకుమార్‌లతో పలివెల భూషణ్‌రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పలివెల రవికుమార్, మోతుకూరి వీరయ్య, వాసిరెడ్డి అజయ్‌కుమార్, యశోద రామచంద్రారావు, రాజారెడ్డి, బ్రహ్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మధుసూదన్‌రావు, ప్రెసిడెంట్ నామిని షేక్ అజీమ్, వైస్ ప్రెసిడెంట్ విష్ణు మొలకల వరలక్ష్మి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# వెంకటాద్రి సేవలు మరువలేనివి

### -38వ వర్ధంతి సభలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

చర్ల, ప్రభాతవార్త :



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు తామరపత్ర గ్రహీత చింతల చెర్వు వెంకటాద్రి ఏజెన్సీ ప్రాంతానికి ఎంతో సేవ చేశారని ఆయన సేవలు మరువలేనివని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. స్థానిక శైలజా విహార్‌లో వెంకటాద్రి 38వ వర్ధంతి సభ వెంకటాద్రి మనువడు హై కోర్టు న్యాయవాది సీ.హెచ్.సతీష్ అధ్యక్షతన సోమవారం ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ .. బ్రిటీష్ పాలనలో ఆంధ్రా ప్రాంతం నుంచి చర్లకు వచ్చి స్థిరపడిన ఆయన పర్వారిగా పనిచేస్తూ నాడు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. తెల్లదొరలకు వ్యతిరేకంగా గాంధీజి చేపట్టిన ఉప్పు సత్యాగ్రహాన్ని దోసిళ్ళపల్లిలో చేపట్టడంతో బ్రిటిష్ వారు ఆయనను అరెస్టు చేసి జైలుకు పంపారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మారుమూల ప్రాంతం అయిన చర్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఆయన హయాంలోనే సొసైటీ ఏర్పాటు చేశారని అన్నారు. గిరిజన, గిరిజనేతరుల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని అన్నారు. తండ్రి వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న ఆయన కుమారుడు దివంగత సీ.వీ.కే.రావు ఈ ప్రాంత అభివృద్ధిలో కీలక భూమిక పోషించారని, జూనియర్ కాలేజీ నిర్మాణం ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు, తాలిపేరు ప్రాజెక్టు నిర్మానానికి కృషి చేశారని కొనియాడారు. విద్యావేత్తగా కళాకారుడిగా రాజకీయ వేత్తగా ఆయన చేసిన సేవలు మరువలేనివని, అదేబాటలో ఆయన కుమారులు ముందుకు సాగడం ఎంతో అభినందనీయమని అన్నారు. అడ్వకేట్ సతీష్ తండ్రి, తాతల సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏడాది ఎన్నో రకాల కార్యక్రమాలు నిర్వహించడం, అందులో మమ్మల్ని భాగస్వామ్యం చేయడంతో వారికి మా అభినందనలు అని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ రైతు కొవ్వూరి వెంకట్రావుకు సన్మానం చేశారు. మొదట లైబ్రేరియన్ కార్యాలయ ఆవరణలో ఉన్న వెంకటాద్రి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనివాళి అర్పించారు. అనంతరం రైస్‌పేటలో ఆయన ఘాట్ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య, చింతూరి వెంకట్రావు, రౌతు నర్సింహారావు, తడికల లాలయ్య, సత్యనారాయణపురం సొసైటీ మాజీ చైర్మన్ భూపతిరాజు, శ్రీరామరాజు, పీసీసీ మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్, చీమలమర్రి మురళీ, ఇర్రంకి ఉదయ్‌ప్రభాకర్, బండారు రామకృష్ణ, భద్రం, దొడ్డా ప్రభుదాస్, పోలిన లంకరాజు, ఇందల రమేష్, బుచ్చిబాబు, చీమకుర్తి సాయిచరణ్, మేడిచర్ల కుమార్, అలవాల బాలు, తాటి రామకృష్ణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలి: కలెక్టర్ జితేశ్ వి పాటిల్




కొత్తగూడెం కలెక్టరేట్, జూలై15 - (ప్రభాతవార్త):

మహిళలు చిన్నతరహా, కుటీర పరిశ్రమల స్థాపన దిశగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో మహిళా శక్తి పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతు మహిళలకు జీవనోపాధిని కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో పలు రకాల చిన్నతరహా పరిశ్రమల స్థాపకు ప్రోత్సాహాన్ని అందించడంలో ఈ పథకం దోహదపడుతుందన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమిష్టిగా కృషి చేస్తే విజయం సులువు అవుతుందన్నారు. పరిశ్రమల స్థాపన, నిర్వహణకు అవసరమైన శిక్షణను అందిస్తామన్నారు. ఎంపీడీవోలు, ఏపీఎంలు లక్ష్యాల పేరితో ఒత్తిడి చేయవద్దని అవగాహన ఉన్న పరిశ్రమలను ప్రోత్సహించాలని సూచించారు. భవిష్యత్తులో ప్రయోగాత్మకంగా వ్యవసాయం, చేపల పెంపకం, పాడి పరిశ్రమ, కోల్డ్‌స్టోరేజ్ ఏర్పాటుతో అభివృద్ధి సాధించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, జడ్పీ సీఈవో చంద్రశేఖర్, వ్యవసాయశాఖ అధికారి బాబురావు, ఉద్యానవనశాఖ అధికారి సూర్యనారాయణ, పశు సంవర్ధకశాఖ అధికారి పురందేశ్వర్, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీఎంలు, మహిళా సంఘాల సభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, ఆఫీస్ బేరర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీల పరిష్కారానికి కృషి చేయాలి



కొత్తగూడెం కలెక్టరేట్, జూలై15 - (ప్రభాతవార్త):

ప్రజావాణిలో సమర్పించిన విజ్ఞప్తులు, సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ విద్యాచందన అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, పరిపాలనాధికారి గన్యాతో కలిసి ప్రజలు అందించిన వినతిపత్రాలను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాటిని సంబందిత అధికారులకు ఎండార్స్ చేశారు.

## అమ్మ మాట... అంగన్‌వాడీ బాట



చండ్రుగొండ, జూలై 15 - (ప్రభాతవార్త):

మండల కేంద్రమైన చండ్రుగొండలో అమ్మ మాట... అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. సీడీపీవో నిర్మలా జ్యోతి ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు ర్యాలీ చేశారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తమ కేంద్రాల పరిధిలో ర్యాలీలు, సమావేశాలు నిర్వహించారు. తిప్పనపల్లి గ్రామంలో జరిగిన ర్యాలీలో సీడీపీవో పాలొనగని మాట్లాడారు. రెండున్నరేళ్లు నిండిన పిల్లలను అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోవాలని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పనపల్లి ఎంపీటీసీ లంకా విజయలక్ష్మీ, సూపర్‌వైజర్లు సుజాత, రాణిలు పాల్గొన్నారు.

## పంచాయతీలోని సమస్యలు పరిష్కరించాలి



జూలూరుపాడు, జూలై 15 - (ప్రభాతవార్త):

మండలంలోని గుండెపుడి గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి సీపీఎం శాఖ ఆధ్వర్యంలో సోమవారం వినత ఇపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గుండెపుడి పంచాయతీలో సమస్యలు పేరుకుపోతున్నాయని, వర్షాకాలం ప్రారంభమైనా పారిశుధ్య పనులు చేయడం లేదని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు వర్షపునీరు నిల్వ ఉండటం తోటి విష పురుగులు దోమలు చేరడంతో రోగులకు గురవుతున్నారని, దీంతో విష జ్వరాలు , డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి రోగులకు గురవుతున్నారని అన్నారు. అందుకు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లమల్ల చందర్‌రావు, బానోత్ మధు, సీపీఎం గ్రామ శాఖ సభ్యులు వల్లమల దానయ్య, బోడ లక్ష్మా, జమ్మి యశ్వంత్, అనగంటి దానమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి సీతారామా ప్రాజెక్టు నీరు అందించాలి



జూలూరుపాడు, జూలై 15 - (ప్రభాతవార్త):

జూలూరుపాడు మండలానికి సీతారామా ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందించాలని కోరుతూ సోమవారం వినోభానగర్ గ్రామం వద్ద ప్రాజెక్టు పనులను మండలానికి చెందిన రైతాంగం అఖిలపక్షం రాజకీయ పార్టీలు అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ... మన పక్క నుంచి కాలువ పోతున్నప్పటికీ జూలూరుపాడు ప్రాంతానికి నీళ్లు ఇవ్వకపోవడం సరైంది కాదని, ప్రభుత్వం ద్వంద్వనీతికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జాటోత్ కృష్ణ, చంద్ర నరేంద్ర కుమార్, ఉమర్ మియా, గోపాలరావు, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, యాసా నరేష్, బానోత్ ధర్మా, వల్లోజి రమేష్, తంబర్ల నరసింహారావు, చాంద్‌పాషా, బానోత్ మధు, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

జూలూరుపాడు, జూలై 15 - (ప్రభాతవార్త):



మండలంలోని బేతాలపాడు గ్రామంలో ఒక వ్యక్తి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని అక్రమంగా డంప్ చేసుకొని ఉన్నాడనే సమాచారంతో జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. సంఘటనా స్థలానికి వెళ్లి కూరాకుల గోపయ్య ఇటి వదనద సుమారు 7 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. సదరు గోపయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మండల పరిధిలోని ఎవరైనా అక్రమ వ్యాపారాలు చేసిన చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

## సంత టెండర్లలో అవినీతిపై విచారణ జరిపించాలి

కొత్తగూడెం, జూలై 15 - (ప్రభాతవార్త):

వారాంతపు సంత టెండర్లలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించి సంత టెండర్‌ను రద్దు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారాంతపు సంత టెండర్ రద్దు చేయాలని చేయాలని సోమవారం కలెక్టరేట్‌లో ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ విద్యాచందనను కలిసి వినతి పత్రం అందించారు. మున్సిపల్ పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా అవినీతి జరుగుతుందని, అందుకు ఉదాహరణ వారాంతపు సంత టెండర్, దినసరి మార్కెట్ టెండర్‌లో కాంట్రాక్టర్లు సిండికేట్‌గా మారి ప్రభుత్వ ఆదాయానికి గండి పడే విధంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో కోళ్ల ప్రవీణ్‌కుమార్, రంజిత్, సరోజ, కల్యాణ్, అజయ్‌లు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## మిషన్‌భగీరథ నీటిని 24 గంటలు అందించాలి



చుంచుపల్లి, జూలై 15 - (ప్రభాతవార్త):

మండలంలోని 4 ఇంక్లైన్, దన్బాద్, రుద్రంపూర్, గౌతంపూర్ పంచాయతీలకు మిషన్‌భగీరథ నీటిని 24 గంటలు అందించాలని దళిత సంఘాల నాయకులు పూల రవీందర్, కూసపాటి శ్రీనివాస్‌లు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అదనపు కలెక్టర్ విద్యాచందనకు వినతి పత్రాన్ని అందించారు. పంచాయతీలకు 24 గంటల తాగునీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ కొంతమంది మిషన్ భగీరథ, పంచాయతీ అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల రోజుకు కనీసం అరగంట కూడా తాగునీరు ఇవ్వకుండా ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రతీ రోజు ధన్బాద్‌లో ఓవర్‌హెడ్ ట్యాంకు నుంచి రాత్రి అనకా పగలనకా ట్యాంకు నుంచి మంచినీళ్లు మొత్తం వృధాగా పోతుందని, కానీ పంచాయతీలకు నీరు అందించడం లేదని అన్నారు.

## త్రివేణి పాఠశాలలో హౌస్ ఎలక్షన్స్



లక్ష్మీదేవిపల్లి, జూలై 15 - (ప్రభాతవార్త):

స్థానిక లక్ష్మీదేవిపల్లిలో ఉన్న త్రివేణి పాఠశాలలో హౌస్ ఎలక్షన్స్ ప్రక్రియ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ప్రాధాన్యతను విద్యార్థి దశ నుంచే అలవర్చుకునే సదుద్దేశంతో బ్యాలెట్ బాక్సు ఏర్పాటు, ఓటర్ స్లిప్పులు లాంటి నమూనాలతో కెప్టెన్, వైస్ కెప్టెన్ ఎంపిక చేయడంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమాలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మించాలని ధర్నా



చండ్రుగొండ, జూలై 15 - (ప్రభాతవార్త):

చండ్రుగొండలో మురుగుకాలువ నిర్మించాలని గ్రామస్తులు సోమవారం ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. ప్రధాన సెంటర్ నుంచి లంకలవాగు వరకు 12 మీటర్ల వరకు, రావిచెట్టు నుంచి బెండాలపాడు వెళ్లే రోడ్డులో 300 మీటర్ల వరకు మురుగు కాలువ నిర్మాణానికి రూ.3.12 కోట్లు మంజూరయ్యాయని, మురుగు కాలువను రాజకీయం జోక్యం చేసుకొని జాప్యం జరుగుతుందని ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై స్వప్న అక్కడికి చేరుకొని వారితో మాట్లాడారు. పై అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళన విరమించారు.

## మత్తుతో జీవితం చిత్తవుతుంది...

- తిలక్‌నగర్‌లో అవగాహన కల్పించిన టూటౌన్ సీఐ రమేష్‌కుమార్



<u>రుద్రంపూర్, జూలై 15 - ప్రభాతవార్త:</u>
మత్తు పదార్ధాలకు బానిసలైతే జీవితం చిత్తవుతుందని... ఎందరో మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నాని, యువత చెడు వ్యసానాలకు బానిసలు కాకుండా ఉండాలని టూటౌన్ సీఐ రమేష్‌కుమార్ అన్నారు. రుద్రంపూర్ పంచాయతీలోని తిలక్‌నగర్‌లో మత్తు పదార్ధాల వినియోగంపై జరిగిన అవగాహనలో సీఐ పాల్గొని స్థానికులతో మాట్లాడారు. మత్తు పదార్ధాలకు విద్యార్థులు, యువకులు అలవాటు పడుతున్నారనే సమాచారంతో వారిని మార్చడానికి ఈ ప్రయత్నం చేస్తున్నామన్నారు. యువకులకు అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మత్తు పదార్దాలు వినియోగిస్తే ఆరోగ్యం దెబ్బతిని మతిస్తిమితం కోల్పోయే ప్రమాదం ఉందని, నేరాలు చేసే అవకాశాలు ఉందని అన్నారు. చదువు మానేసి మత్తు పదార్ధాలకు బానిసలు కావొద్దని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించాలని చెప్పారు. అనంతరం స్థానిక మహిళలు సీఐకి తమ సమస్యలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై ఎస్తేరు రాణి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత



<u>పాల్వంచ టౌన్, జూలై 15 - ప్రభాతవార్త:</u>
ప్రపంచ పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత ప్రపంచ పర్యావరణసంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ భద్రం, జాతీయ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయిలు అన్నారు. జిల్లా కేంద్రంలోని పాల్వంచ మండల హిల్ వ్యూ రిసార్ట్స్‌లో జరిగిన ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల భూపేష్, ముత్యాల క్రాంతి నాయుడులు అధ్యక్షత వహించారు. ప్రకృతిని మనం ప్రేమిస్తే మనల్ని ప్రకృతి ప్రేమిస్తుందని అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేస్తుంటే ఆ ప్రకృతి తిరిగి ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తుందని చెప్పారు. సేవ్ నేచర్ సేవ్ ఫ్యూచర్ అనే నినాదంతో ముందుకు వెళ్లాలన్నారు. పూదరి శానయంకుమార్, బోగిని శ్వేత శ్రీ నాయుడు, అల్లూరి నాగరాజు పాల్గొన్నారు.

### రామయ్య సేవలో వారాహి శ్రీవిద్యపీఠం పీఠాధిపతి వామనశర్మ



<u>భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :</u>
శ్రీసీతారామచంద్రస్వామి వారిని సోమవారం విశాఖపట్నంలోని వారాహి శ్రీవిద్యపీఠం పీఠాధిపతి వామనశర్మ దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## ఘనంగా పీరీల ఊరేగింపు



<u>పాల్వంచ, జూలై 15 - ప్రభాతవార్త:</u>
మొహరం పండుగను పురస్కరించుకొని పాల్వంచలోని గాంధీనగర్‌కు చెందిన ఎండీ మస్తాన్ ఖురేషి ఆధ్వర్యంలో పీరీల ఊరేగింపు కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ నగర్‌లోని గాంధీనగర్ నుంచి పట్టణాల్లోని కేఎస్‌పీ రోడ్డు మీదుగా అన్ని వీధుల్లో పీరీలను ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నజీర్, అర్షద్, జావీద్, జానీ గౌస్, ఖాజా ఖురేషి, లఖ్ఖాన్, కల్యాణన, రాజా, పండు, అశోక్, ప్రసాద్, శోభన్‌లు పాల్గొన్నారు.

## 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను కేటీపీఎస్‌లో నెలకొల్పాలి: కొత్వాల



<u>పాల్వంచ, జూలై 15 - ప్రభాతవార్త:</u>
విద్యుత్ ఉత్పత్తి చేయడానికి అన్ని వనరులు ఉన్న పాల్వంచలోనే 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ప్లాంట్‌ను నెలకొల్పాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డికి డీసీఎంఎస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మర్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. మొదటిసారి ఆదివారం పాల్వంచకు వచ్చిన ఎంపీని కాంగ్రెస్ నాయకులతో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి కేటీపీఎస్ గురించి చర్చించారు. పాల్వంచలో కర్మాగారం నిర్మాణానికి నీరు, బొగ్గు, అనువైన 500 ఎకరాల స్థలం, రైల్వే ట్రాక్, యాస్ పాండ్ లాంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయని, తద్వారా నిరుదోనయగ సమస్య నివారణ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, బద్ది కిషోర్, వై.వెంకటేశ్వర్లు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, బాలినేని నాగేశ్వరరావు, జమ్ముల సీతారాంరెడ్డి, తుమ్మల శివారెడ్డి, గంగుల భువన సుందర్‌రెడ్డి, కందుకూరి రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, గండు భరత్, పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్‌లు పాల్గొన్నారు.

### అందంగా తీర్చిదిద్దే డెకోరేటర్స్ కూడా కళాకారులే



<u>పాల్వంచ టౌన్, జూలై 15 - ప్రభాతవార్త:</u>
శుభకార్యాలకు అందంగా తీర్చిదిద్దే డెకోరేటర్స్ కూడా కళాకారులేనని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ లైటింగ్ డెకోరేషన్స్ అండ్ సౌండ్స్ యూనియన్ ఆధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆడమ్స్ కాలేజీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కొత్వాల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చాలీచాలని ధరలతో కార్యక్రమాలు చేస్తున్న డెకోరేటర్స్‌కు తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసే పథకాలను వర్తింపజేసేలా కృషి చేస్తామని, సీఎం దృష్టికి సమస్యలు తీసుకెళ్లి చిరు వ్యాపారులైన డెకోరేటర్స్, సౌండ్స్, లైటింగ్ నిర్వాహకులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా వారు కొత్వాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు కత్తి శ్రీనివాసరావు, అన్వర్, పెచ్చేటి శ్రీనివాసరావు, కొట్టే రమేష్, కన్నా నాయక్, అంబటి వెంకట్‌లు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## నెహ్రూనగర్ రోడ్డు విషయంలో పత్రికా కథనాలపై స్పందించిన అదనపు కలెక్టర్

- అధికారులు మరలా నిర్లక్ష్యం వహిస్తే సీఎంకు ఫిర్యాదు చేస్తాం: స్థానికులు



<u>పాల్వంచ, జూలై 15 - ప్రభాతవార్త:</u>
నియోజవకర్గంలోని పాల్వంచ పట్టణం నెహ్రూనగర్ స్థానికులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందనకు వినతి పత్రం అందజేశారు. గత రెండు సంవత్సరాల కాలంగా రోడ్డు వర్షం పడితే చాలు మోకాలి లోతు నీరు నిండుతుందని, కరెంటు స్తంభాలు వీధి దీపాలు లేక కొంచం చీకటి పడితే చాలు పాములు రోడ్డు మీద స్వైర విహారం చేస్తున్నారని, ఈ విషయం కోసం గతంలో కలెక్టర్‌కు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశామని, ఎవరు స్పందించలేదన్నారు. ఇటీవల ఈ సమస్యపై పత్రికల్లో వచ్చిన కథనాలను స్థానికులు అదనపు కలెక్టర్‌కు చూపించగా ఆమె వెంటనే స్పందించారు. తాత్కాలికంగా ఏదో ఒకటి చేస్తామని అన్నారు. అధికారులు మరలా నిర్లక్ష్యం చేస్తే ఈసారి ఏకంగా సీఎంకే ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బదావత్ జ్యోతి, వాణి, శ్రీనివాస్, శ్రీరాం, సురేష్, ఫాతిమా, కుమార్, సుధ, రఘు, జేమ్స్, శ్రీనివాసరావు, రమేష్‌లు పాల్గొన్నారు.

## నార్కోటిక్ డాగ్ స్క్వాడ్స్‌తో తనిఖీలు



<u>పాల్వంచ క్రైం, జూలై 15 - ప్రభాతవార్త:</u>
పాల్వంచ పట్టణంలోని పలు ప్రాంతాల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో పలు షాపుల్లో పోలీసులు సోమవారం విస్తృతంగా తనిఖీలు చేశారు. అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తే 100కు డయల్ చేయాలని ప్రజలకు సూచించారు. యువత గంజాయి బారిన పడకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. గంజాయి విక్రయించినా, సేవించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై రాఘవయ్య అన్నారు.

### బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతంపలికిన గ్రామస్తులు

<u>బూర్గంపహాడ్, ప్రభాతవార్త :</u>
స్థానిక ప్రాథమిక పాఠశాలకు అంజనాపురం బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు విద్యార్థులు, గ్రామస్తులు కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ .. తమ గ్రామానికి చెందిన విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు సైతం స్వాగతం పలికిన తీరుకు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో తాము వెనుకాడబోమని తెలిపారు. బదిలీపై వచ్చిన వారిలో బాబురావు తెలుగు, శంకర్ గణితం, సునీత ఆంగ్లం, పద్మ తెలుగు ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తేజావత్ కిషన్‌రావు, తేజావత్ గాంధీ, బోడా దిలీప్, బోడా అశోక్, తేజావత్ యాదవ్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీలో రేషన్‌కార్డు నిబంధన తొలగించాలి

## రైతుసంఘం జిల్లా కార్యదర్శి రాంబాబు

*మధిరరూరల్, జూలై 15, ప్రభాతవార్త:*

రైతు రుణమాఫీలో రేషన్‌కార్డు నిబంధనలు తొలగించాలని, గత 15సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డులు జారీ చేయలేదని, రైతుకుటుంబం గుర్తింపుకు ఆహారభద్రత క్రైటీరియాగా తీసుకోవడం సరైంది కాదని, వెంటనే ఆ నిబంధనను తొలగించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం మధిరలో జరిగిన రైతుసంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన రుణమాఫీ నిబంధనల వలన అనేకమంది రైతులు రుణమాఫీకి అర్హత కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డులు మంజూరు చేయలేదని, ఈ పది సంవత్సరాల్లో వివాహం అయి వేరే కుటుంబాలుగా ఉంటూ వ్యవసాయం చేస్తున్న యువ రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఉన్నా రద్దయ్యే పరిస్థితి లేదని వెంటనే రేషన్‌కార్డు నిబంధనను తొలగించాలని కోరారు. పట్టాదారు



పాస్‌పుస్తకం కలిగిన రైతులకు రుణమాఫీ అంటే ధరణి పాస్‌పుస్తకాలు కంటే ముందు చేతి రాత పహనీనకల, మీ పహనీ ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు వర్తించకుండా పోయే అవకాశముందని, రాష్ట్రంలో అసైన్డ్ భూములు సాగుచేసుకుంటున్న రైతు కుటుంబాల వారసులకి ధరణి పాస్‌పుస్తకాలు మంజూరుకాక పెండింగ్‌లో ఉన్నాయని అలాంటి రైతులకు కూడా రుణమాఫీ వర్తించే అవకాశం లేదన్నారు. 2014సంవత్సరం నుంచి కేసీఆర్ ప్రభుత్వం రెండు దఫాలుగా అమలుచేసిన రుణమాఫీ కాకుండా రైతులు ఇంకా ఉన్నారని ఆరైతులు బ్యాంకు రుణాలు 2018 డిసెంబరు 12గడువు లేకుండా రైతు రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీవోలో పేర్కొన్న నిబంధనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించి బ్యాంకులో అప్పు ఉన్న రైతులందరికి రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాపినేని రాంనర్సయ్య, మందా సైదులు, జిల్లా కమిటీ నాయకులు షేక్.మీరా, మద్దినేని బసవయ్య, వూట్ల శంకర్రావ్, దీవెల వీరయ్య పాల్గొన్నారు.

# మతం వేరు... మతోన్మాదం వేరు

*మధిరరూరల్, జూలై 15, ప్రభాతవార్త:*

మతం వేరు, మతోన్మాదం వేరని సీపీఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మీరియం వెంకటేశ్వరరావు అన్నారు. దెందుకూరులోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో సోమవారం రెండోరోజు జరిగిన సీపీఎం రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మతం పట్ల కమ్యూనిస్టులు అవగాహన పెంచుకోవాలన్నారు. భారతీయ సమాజంలో ప్రజలు మొదటి నుంచి తమకు నచ్చిన ప్రకృతి శక్తులను, అతీత శక్తులను ఆరాధించేవారని, పరమత సహనం వల్ల విభిన్న జాతులు, విభిన్న మతాలు, విభిన్న భాషలు, విభిన్న సాంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు కలిగిన



భారత ఉపఖండంగా భారతదేశం చరిత్రకెక్కిందన్నారు. మతాన్ని రాజకీయ అధికారం కోసం ఉపయోగించే క్రమంలో అనేకమంది పేదప్రజలు మత ఉన్మాదములకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మనిషి తనకు నచ్చిన మతంలో ఉండవచ్చుని, ఎవరి మతం వారికి గొప్పదని పేర్కొన్నారు. ఎదుటివారి మతాన్ని కించపర్చడం ద్వారా మతోన్మాదం రెచ్చగొట్టడం ద్వారా రాజకీయాలు నడపడం దేశ భవిష్యత్‌కు, ప్రజలకు తీవ్ర ప్రమాదమని దీన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించారు. కమ్యూనిస్టులు మతానికి వ్యతిరేకం కాదని, మతం పేర జరిగే ఉన్మాదానికి మాత్రమే వ్యతిరేకులని పేర్కొన్నారు. రాజకీయ శిక్షణ తరగతులకు సీపీఎం జిల్లా నాయకుడు పొన్నం వెంకటేశ్వరరావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకుడు సోమయ్య, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు శీలం నర్సింహారావు, మండవ పణీంద్రకుమారి, పాపినేని రాంనర్సయ్య, మందా సైదులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: ఎంపిడివో

*కొణిజర్ల,జులై15,ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలను ఉన్నతీకరించే సదుద్దేశనయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిణి రోజారాణి ఆదేశించారు. కొణిజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పనులు తీరుపై ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్‌లతో సమీక్షా సమావేశం మండల విద్యాశాఖ అధికారి మోదుగు శ్యాంసన్ అధ్యక్షతన సోమవారం జరిగింది. రోజారాణి హాజరై అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై సమీక్షించారు. మండల పరిధిలో వివిధ పాఠశాలలో ఆయా కమిటీ ద్వారా గుర్తించి తీర్మానించిన పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఇంకా ఏఏ పనులు మిగిలి ఉన్నాయి, ఎన్ని రోజుల్లో పూర్తవుతాయి. వాటి యొక్క స్థితిగతులను గూర్చి సమీక్షించడం జరిగింది. ప్రతి పాఠశాలలో మౌళికంగా గుర్తించిన అన్ని పనులను అతి త్వరగా పూరినత చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్‌లకు, ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఈ నెల30వ తేదీలోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మండల విద్యాధికారి శ్యాంసన్ అకాడమిక్ అంశాలను ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. ప్రతినెల ఐదు ఫార్మెట్లను పూర్తి చేయాలని విద్యార్థుల హాజరు 100% ఉండాలని, బేస్ లైన్ పరీక్ష ఏ,బి,సి గ్రూపులు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలు తయారీ, వాటికనుగుణంగా బోధన అభ్యసన సామాగ్రిలను తయారు చేసి బోధించాలని, ప్రతి విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని ప్రధానోపాధ్యాయులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలనోడల్ అధికారిడి.అబ్రహం,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్‌లు పాల్గొన్నారు.

## అయినాల రాంబాబు ధన్యజీవి

*కార్పొరేషన్, జులై 15, ప్రభాతవార్త:*



ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఖమ్మం రీజియన్ సహాయ కార్యదర్శి దివంగతనేత అయినాల రాంబాబు చిత్రపటానికి సిఐటియు, ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. సోమవారం ఖమ్మంలోని మంచికంటి హాల్‌లో దివంగత అయినాల రాంబాబు దశదినకర్మలు కుటుంబ సభ్యులు, బంధువులు నిర్వహించారు. యూనియన్ సమావేశాల్లో కార్మిక సమస్యల పరిష్కారం పట్ల, సంఘం కార్యక్రమాల పట్ల నిర్మోహమాటంగా మాట్లాడిన అయినాల రాంబాబు ధన్యజీవి అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు శ్లాఘించారు. ఆర్టీసి వర్కర్స్ హౌస్ బిల్డింగ్ సొసైటీ జయప్రదం కావడంలో అయినాల రాంబాబు కీలకపాత్ర పోషించారని గడ్డం లింగమూర్తి పేర్కొంటూ ఒక మంచి సహచరుడిని కోల్పోయామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఖమ్మం జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మ విష్ణువర్దన్, కళ్యాణం వెంకటేశ్వరరావు, స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి, ఖమ్మం డిపో అధ్యక్ష కార్యదర్శులు పగిళ్లపల్లి నరసింహారావు, గుగ్గిళ్ల రోశయ్య, నాయకులు తోకల బాబు, రంగా రామారావు, ఏ.కిరణ్, డి.శంకర్, ఆర్టీసి ఉద్యోగుల పొదుపు మరియు పరపతి సహకార సంఘం ప్రతినిధి గుండు మాధవరావు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సిరిపురంలో అమ్మమాట-అంగన్‌వాడీ బాట



*మధిరరూరల్, జూలై 15, ప్రభాతవార్త:*

మధిర ప్రాజెక్టు పరిధిలో సిరిపురం అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు చిన్నారులకు అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని ఈనెల 20వతేదీ వరకు నిర్వహించనున్నట్లు సీడీపీవో శారదా శాంతి తెలిపారు. సోమవారం గ్రామంలో అమ్మమాట-అంగన్‌వాడీబాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో వీరభద్రమ్మ, సెక్టార్ సూపర్‌వైజర్ జక్కుల నాగసత్యవతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీకి ఫ్రిజ్ వితరణ



*మధిరరూరల్, జూలై 15, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థల దాతలు, బెంగుళూరుకు చెందిన వేమిరెడ్డి వెంకటరెడ్డి, శివదేవి దంపతులు రూ.25వేల విలువైన ఫ్రిజ్‌ను వితరణగా అందించారు. ఇటీవల వారు ఆసుపత్రిని సందర్శించిన సమయంలో డాక్టర్ వీరబాబు ఆసుపత్రిలో మందులు నిల్వ చేసుకోవడానికి ఫ్రిజ్‌ను సమకూర్చాలని కోరగా వెంటనే స్పందించిన వెంకటరెడ్డి దంపతులు ఫ్రిజ్‌ను అందించారు. ఫ్రిజ్‌ను వితరణ చేసిన వేమిరెడ్డి వెంకటరెడ్డి, శివదేవి దంపతులకు వైద్యులు, సిబ్బంది, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## దళితులపై దాడిని ఖండించిన మాలమహానాడు నగర కమిటి

*కార్పొరేషన్, జులై 15, ప్రభాతవార్త:*

కడపజిల్లా ఒంటిమిట్టు మండలం పెన్నా పేరూరు గ్రామంలో కుల దూరంహాకారంతో కదిరి ప్రభాకర్ దళిత వ్యక్తిపై వేడివేడి ఆయిల్‌తో దాడిచేసిన అగ్రకుల దృహంకారిపై కఠినంగా శిక్షించాలని ఖమ్మం నగర మాలమహానాడు కమిటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ మాల కులానికి చెందిన కదిరి ప్రభాకర్ 12న శుక్రవారం సాయంత్రం 7గంటల సమయంలో పక్కవీధిలో తన బంధువు చనిపోగా అంత్యక్రియలకు పోయితిరిగి వస్తుండగా ఉదయం నుంచి అన్నం తినకపోగాకొద్దిగా కళ్లు తిరిగి ఉండటంతో పెన్నా పేరూరులోని చిన్నప్ప, గజ్జల వెంకటసుబ్బారెడ్డి సన్నాప్ లక్ష్మినారాయణరెడ్డి ఇంటి ముందు ఉన్న అరుగుపై పడుకున్నాడు. పడుకున్న వ్యకిపై గోపాల్‌రెడ్డి దాడి చేసి అతన్ని దూషించి కళాయిలో కాగుతున్న వేడి వేడి నూనె అతనిపై పోసి గాయపర్చాడు. ఒళ్లంతా మంటగా ఉంది అనగా భార్య ఒళ్లుచూడగా చిన్న చిన్న బొబ్బలు కనిపించాయి ఆటైంలో ఆటోలు లేక హాస్పిటల్‌కి పోలేకపోయారు. ఉదయం 5గంటలకు మంట మంట అని ఏడుస్తూ రిమ్స్‌హాస్పిటల్‌కు చేర్పించారు. డాక్టర్ ట్రీట్మెంట్ మొదలుపెట్టి ఇప్పుడు ఏమి చెప్పలేము అన్నాడు. దళిత ప్రభాకర్‌పై వేడివేడి నూనె పోసి గాయపర్చిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.

# ఇదేనా ప్రజాపాలన అంటే..?



**తుస్సుమన్న ఆరు గ్యారెంటీలు...**
**- ఆరునెలలైనా అమలుకాని వైనం**
**- వందరోజుల్లోనే అమలు చేస్తామని బీరాలు పలికిన సీఎం, మంత్రులు**
**- పాలన వదిలేసి ఎమ్మెల్యేలను చేర్చుకునే పనిలో రేవంత్ ప్రభుత్వం**
**- దుమ్మెత్తి పోస్తున్న ప్రజలు, ప్రతిపక్షాలు**
**- అభయహస్తం పేరుతో మొండిచెయ్యి...**
**- సంక్షేమాన్ని మరిచి చోద్యం చూస్తున్న సర్కార్**
**- రుణమాఫీ కోసం రైతన్నల ఎదురుచూపు**
**- కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి...!!**

**కొత్తగూడెం, - ప్రభాతవార్త:**
"కొత్త ప్రభుత్వం వస్తుంది... మన తలరాతలు మారుతాయి... గత ప్రభుత్వంలో పడ్డ కష్టాలను తీరుస్తామని హామీ ఇస్తున్నారు... ఉచిత బస్సు... ఉచిత కరెంట్... 500కే గ్యాస్, నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2500, పింఛన్ పెంపుదల, రైతురుణమాఫీ, పంటసాయం ఎకరానికి రూ.15 వేలు... ఇలా అన్ని రకాల హామీలను గుప్పించడంతో ఆకర్షితులైన ప్రజలు ఇప్పుడు నిరాశ చెందుతున్నారు. కొత్త ప్రభుత్వం వస్తే అన్ని కొత్తగానే ఉంటాయి... మనకు అన్ని రకాలుగా మేలు చేస్తది... ఇందిరమ్మ రాజ్యం అంటున్నాడు... ఖచ్చితంగా చేసి చూపిస్తాడేమో అనుకొని కాంగ్రెస్ మాయాజాలంలో పడిన ప్రజలు తేరుకునే సరికి ఆరునెలలకాలం పట్టింది. ఏ పథకాన్ని అమలు చేస్తే ప్రభుత్వంపై భారం తక్కువ పడుతుందో, ఎవరిని ఎక్కువ ప్రలోభపెడితే తమను ప్రశ్నించరో అని అర్థం చేసుకున్న సర్కార్ ముందుగా మహిళలకు ఉచిత బస్సు సర్వీసులు ప్రవేశపెట్టారు. అయితే మహిళలు ఫ్రీ బస్సు కదా అని అయిన దానికి కానిదానికి బస్సు ఎక్కి ప్రయాణిస్తున్నారు. తమకు ఎంతో గౌరవం ఇచ్చింది ఈ ప్రభుత్వమే అని మొదట్లో చెప్పినా కానీ ఇప్పుడు మాత్రం ఫ్రీ బస్సు అని చెప్పి మనల్ని మోసం చేస్తున్నరు... గృహిణులకు రూ.2500 నెలకు ఇస్తామని చెప్పిన ఊసే లేదేంటని ఆలోచిస్తున్నారు. ఒక పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత మెల్లగా గృహజ్యోతిపై పడ్డారు. అది కూడా మూన్నాళ్ల ముచ్చటే అని చెప్ప తప్పదు. ఊళ్లో వందకుటుంబాలు ఉంటే అందరూ అర్హులైనప్పటికీ 50 మందికి ఉచిత కరెంట్ వస్తే మరో 50 మందికి రావడం లేదు. ఇదేమిటని అడిగితే మీరు అన్ని కరెక్టుగా ఇవ్వలేదేమో, మరలా ఇంకోసారి మా ఆఫీస్‌కు వచ్చి ఇవ్వండని అధికారులు చెప్పడంతో ఆన్‌లైన్ ఓపెన్ కాకపోవడం వల్ల కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారు. అయితే ఎవరికైనా ఫ్రీ కరెంట్ రాలేదో వారిపై అధిక భారం పడుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.."

"అభయహస్తం.. అందరికీ గుర్తుందా... అసలు దాని గురించి ఆలోచిస్తున్నారా... లేక మర్చిపోయారా.. ఎందుకంటే సర్కార్ కొలువుదీరిన కొత్తలో ప్రజలందరూ క్యూలైన్లలో నిలబడి ఫామ్ నింపి ఆరు నెలలైంది. కేవలం వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అరచేతిలో స్వర్గాన్ని చూపించిన రేవంత్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజలకు మొండిచేయి చూపించిందనే చెప్పక తప్పడం లేదు. ఆరు నెలలు దాటుతున్నా కానీ ఆరు గ్యారెంటీలు మాత్రం అమలుకాలేకపోయాయి. పార్టీ ఫిరాయింపులు మీద ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలపై ఎందుకు లేదని ప్రజలు, ప్రతిపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. ఇదేనా తెలంగాణలో ప్రజాపాలన అంటే..? అంటు ఎద్దేవచేస్తున్నారు."

**- తుస్సు మన్న ఆరు గ్యారెంటీలు...**

ఇప్పుడు ప్రభుత్వం వేస్ట్... మనపై అప్పులభారం మోపి వారు మాత్రం సుఖంగా అన్ని సంపాదించుకున్నారు... మేం అధికారంలోకి వస్తే మీకు కావాల్సినవన్నీ చేస్తాం... ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటాం... మీ ఇంట్లో మనిషిలా ఉంటాను... నన్ను నమ్మండి ఓట్లు వేయండి అంటూ ఎన్నికల సమయంలో అలవికాని హామీలు గుప్పించి ప్రజల నమ్మకాన్ని పెట్టుబడిగా పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరా గెలిచిన తర్వాత ప్రజలకు మొండిచేయి చూపించింది. ఏంటి ఇంకా ఆరె గ్యారెంటీలు అమలు చేయడం లేదని అడిగితే తెలంగాణ రాష్ట్రంపై కేసీఆర్ కోట్లలో అప్పులు చేశారు... వాటి లెక్కలు తేల్చిన తర్వాత పథకాలు అమలు చేస్తాం... అప్పటి వరకు సహకరించండి అంటూ చావుకబురు చల్లగా చెప్పినట్లు చెప్తున్నారు. అయితే అధికారంలోకి రాకముందు, వారు ఎన్నికల్లో గెలవకముందు ఇవన్నీ ఆలోచించుకోలేదా... తీరా గెలిచిన తర్వాత ఓట్లు వేసిన వారితో మాకేం పని ఎలాగైనా ఐదేళ్లు మేమే అధికారంలో ఉంటాం... ఎవరేం చేయలేరు అనే ధీమాతో ఉన్నారో ఏమో కానీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం దాటవేస్తోంది. ఆరు గ్యారెంటీల్లో ఒక్క గ్యారెంటీ కూడా సక్రమంగా అమలు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.



**- ఇదేనా ప్రజాపాలన అంటే...**

బాధ్యతలు చేపట్టిన కొత్తలో మీరు గ్రామసభల ద్వారా ధరఖాస్తులు చేసుకుంటే ఖచ్చితంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో పాటు వాటికి సంబంధించిన ధరఖాస్తు ఫారాలను కూడా ఉచితంగా ఇవ్వడంతో ఎంతో ఆశతో అన్నింటిని పూర్తి చేసివాటికి కావాల్సిన సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగి మరి తెచ్చుకున్న ప్రజలు పంచాయతీ కార్యాలయాల్లో గంటలకొద్ది క్యూలైన్లలో నిలబడి అభయహస్తం ధరఖాస్తులను అందజేశారు. అయితే అవి అందించి ఇప్పటి వరకు ఆరు నెలలు కావస్తున్నాయి. ప్రజలు తాము ధరఖాస్తు చేసుకున్న విషయాన్ని కూడా మర్చిపోయి ఉంటారు. ఎందుకంటే క్యూ లైన్లలో నిలబడి ధరఖాస్తులు చేసుకున్న వారు తమకు ఖచ్చితంగా ఆ పథకాలు వస్తాయని ఆశతోనే ఉన్నా కానీ ప్రభుత్వం వారి ఆశలను అడిఆశలు చేసిందనే చెప్పాలి. అయితే రేవంత్ సర్కార్ చెప్పిన ప్రజాపాలన అంటే ఇదేనా.? అంటూ ఆరోపిస్తున్నారు. సర్కార్ చెప్పేది ఒకటి చేసేది మరొకటి అంటూ యద్దేవచేస్తున్నారు.

**- ఆన్‌లైన్‌లో తప్పుల వల్ల పథకాలకు దూరం...**

అభయహస్తం ధరఖాస్తుల స్వీకరణ సమయంలో గంటల కొద్ది నిరీక్షించి క్యూలైన్లలో నిలబడి ధరఖాస్తులు చేసుకున్న ప్రజలకు ఆ పథకాలు వర్తించకపోవడంతో అవాక్కవుతున్నారు. ఏంటి మా పక్కింటివాళ్లకు వచ్చింది... మా వీధిలో చాలా మందికి వచ్చింది... మాకెందుకు రావడం లేదని అడిగితే ఒకసారి ఎంపీడీవో కార్యాలయంలో అడగండి అంటూ క్షేత్రస్థాయి సిబ్బంది చెప్పడంతో అన్ని ఆధారాలతో హడావుడిగా వెళ్లిన వారికి చుక్కెదురవుతోంది. తీరా అక్కడికి వెళ్లిన తర్వాత ఆన్‌లైన్ ఓపెన్ కావడం లేదని, అయినా కానీ మీ ధరఖాస్తుల్లో అన్ని తప్పులుగా ఉన్నాయి, సరైన వివరాలు నమోదు చేయడం లేదని చెప్తున్నారు. ఆన్‌లైన్ చేసే సమయంలో సిబ్బంది చేసిన తప్పిదాల వల్ల అర్హులైన వారు కూడా ఈ పథకాలు పొందలేకపోతున్నారు.

**- పెన్షన్ పెంపు లేదు... పెన్షన్ రికవరీ ఉంది...**

ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు పెన్షన్ ఇస్తామని ప్రకటించింది. అయితే కొత్త సర్కార్ వచ్చినంక తమకు పింఛన్లుబాగానే వస్తాయి, తమకు ఆర్థిక భారం కూడా తగ్గుతుంది, వృద్ధాప్యంలో ఈ డబ్బులు తమకు అండగా ఉంటాయని అనుకున్న వారికి ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన విషయం విన్న వారు షాక్‌కు గురవుతున్నారు. ఎవరికైతే రెండు పెన్షన్లు వస్తున్నాయో వారినుంచి రికవరీ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. గత ప్రభుత్వంలో అన్ని రకాలుగా విచారణ జరిపించిన తర్వాతనే కదా తమకు ఈ పెన్షన్ మంజూరు చేసింది... ఈ సర్కార్ ఏంటి ఇలా చెప్తుంది... ఆ సర్కార్‌కు లేని ఆంక్షలు రేవంత్ సర్కార్‌లో ఎందుకు ఉన్నాయి. అంటే రూ.4 వేలు, రూ.6 వేలు పెన్షన్ పెంచాలంటే ఇలా పెన్షన్ పొందుతున్న వారి నుంచి సొమ్ము రికవరీ చేయడం, లేదా వారి పేర్లను తొలగిస్తే ప్రభుత్వంపై భారం తగ్గుతుందన్నమాట అంటూ వృద్ధులు ఆరోపిస్తున్నారు. సర్కార్ ఖజానా ఖాళీ అయిందేమో, అందుకే పింఛన్ లబ్ధిదారులను కూడా వదలడం లేదని, ఈ వయస్సులో తమ ఆరోగ్య అవసరాల నిమిత్తం నెలనెల వచ్చే డబ్బులను ఖర్చు చేసుకొని ఉంటామని, ఇప్పుడు వారం రోజుల్లోనే చెల్లించాలంటే ఎలా కుదురుతుందని వారు ప్రశ్నిస్తున్నారు. కొద్ద పింఛన్లు ఇచ్చేది లేదు కానీ ఉన్న పింఛన్లు తీయాలని చూడటం సరికాదని అంటున్నారు.

**- రుణమాఫీ కోసం రైతన్నల ఎదురుచూపు...**


డిసెంబర్ ఏడో తేదీన కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది... తొమ్మిదో తేదీన ప్రమాణ స్వీకారం... మీరంతా వెళ్లి రూ.2 లక్షల రుణాలు తీసుకోండి... మేం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని బీరాలు పలికిన రేవంత్‌రెడ్డి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలలు అయినా కానీ ఏం చేస్తున్నారు... చెప్పిన మాటలు ఎందుకు చేయడం లేదని రైతులు ప్రశ్నించారు. రుణమాఫీతో పాటు ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో పంట పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై వైపు ఎప్పుడు తమకు ఇస్తారా అని దీనంగా చూస్తున్నారు. ప్రభుత్వం మాత్రం సభలు, సమావేశాలు, అభిప్రాయాల సేకరణ, చర్చలు అంటూ కాలం వెళ్లదీస్తుంది. ఇవన్నీ జరిగిన తర్వాతనే అర్హులైన రైతులకు పంటసాయం అందిస్తామని చెప్పి ఆలస్యం చేయడంతో రైతులు అప్పులు చేయక తప్పడం లేదు. పంట సాయం అందిస్తే మాకు పెట్టుబడికి ఢోకా ఉండదని వారు ఆవేదన చెందుతున్నారు.

**- ప్రజలను ఘోరంగా మోసం చేసింది : దిండిగల రాజేందర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్**



అరచేతిలో వైకుంఠం చూపించింది.... అవలంకా నీ గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి అందరినీ మోసం చేసింది. కేవలం ఉచిత బస్సు మాత్రమే బాగుందని చెప్పాలి. తెలంగాణలోని రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇప్పటి వరకు పంటసాయం అందక రైతులు అల్లాడిపోతున్నారు. రూ.2 లక్షల రుణమాఫీ గురించే రైతులందరూ కాంగ్రెస్‌ను గెలిపించారు. కానీ చెప్పినట్లు ఏవీ చేయడం లేదు. ఇందిరమ్మ ఇల్లు అన్నారు... ఎందుకు ఇప్పటి వరకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఏంటని అడిగితే బడ్జెట్ లేదని చెప్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగింది. అందరికీ సంక్షేమ పథకాలు అందాయి. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏమీ చేయడం లేదు. ఆరు నెలల్లోనే ఘోరంగా విఫలమైంది. వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి.

**- ఆరు గ్యారెంటిలేవీ : పొనిశెట్టి వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి**



ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆరు గ్యారెంటీల ఊసే లేదు. ఎన్నికల్లో ఓట్ల కోసం సాధ్యం కాని హామీలు ఇచ్చింది. పాలన వదిలేసి ఎమ్మెల్యేలను చేర్చుకునే బిజీలో రేవంత్ సర్కార్ ఉంది. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని సాధ్యం కాని హామీలు ఇచ్చిఇంకా అప్పులపాలు చేస్తుంది. కేసీఆర్ సకల జనుల సర్వే లాగే ఈ ఆరు గ్యారెంటీల పథకం కూడా మిగిలి పోనుంది. కేసీఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి అన్ని పార్టీల నాయకుల్ని నయానో బయానో కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారు. ఆరు నెలల్లోనే తీవ్ర ప్రజా వ్యతిరేకత మూట కట్టుకున్నారు.

**- ఇంకా వందరోజులు కాలేదా: రంగాకిరణ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు**



కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చి ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క గ్యారెంటీ కూడా సక్రమంగా అమలు కావడం లేదు. గ్యాస్ సబ్సిడీ అసలే అందడం లేదు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్‌ల ఊసే లేదు. తులం బంగారం అన్నాడు ఏది ఎవరికి ఇచ్చారు. ఆడపిల్లల పెళ్లిళ్లు చేసిన తల్లిదండ్రులు సాయం కోసం ఎదురు చూస్తున్నారు. గృహజ్యోతి అన్నాడు... సగం మందికి కూడా అందడం లేదు. కరెంట్ కోతలు ఉండవని చెప్పారు... అసలు ఎప్పుడు కరెంట్ పోతుందో. ఎప్పుడు వస్తుందో కూడా తెలియని పరిస్థితి. అసలు అమలు చేయడం చేతకాకపోతే ఆ హామీలను ఎందుకు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే అమలు చేయాలి.

# ఇందిరమ్మ ఇండ్లు వస్తున్నాయి

**తొలి విడత ఉమ్మడి జిల్లాకు 35వేల ఇండ్లు**
**సొంతంగా 100గజాల జాగా ఉన్నవారికి శుభవార్త**



**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**
సొంతంగా ఇండ్ల స్థలం కలిగిన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేసేందుకు కార్యచరణను సిద్ధం చేసింది. ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయనుంది. ఒక్కో ఇంటికి 5లక్షల రూపాయలు మూడు దఫాలుగా లబ్ధిదారులకు ప్రభుత్వం చెల్లించేందుకు సిద్దమైంది. ఉమ్మడి ఖమ్మంజిల్లా పరిధిలో మొత్తం 10 అసెంబ్లీ స్థానాలకు గాను ఒక్కొక్క అసెంబ్లీ స్థానానికి 3500చొప్పున మొత్తం 35వేల ఇండ్లు తొలిదశలో ప్రభుత్వం పేదల కోసం నిర్మించి ఇచ్చేందుకు అనవరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సమాచారం. త్వరలోనే గ్రామ సభలు నిర్వహించి అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు రంగం సిద్దమైంది. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడికి ఇల్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతోంది. గత కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకం పెట్టినప్పటికి ఆ పథకం ద్వారా గడిచిన 10ఏళ్లలో వేళ్ల మీద లెక్కపెట్టి స్థాయిలోనే లబ్దిదారులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు లభించాయి. డబల్‌బెడ్ రూమ్ పథకాన్ని అమల్లోకి తెచ్చిన కేసీఆర్ ప్రభుత్వం అంతకు ముందు ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రద్దు చేశారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చే జీవోను కూడా పక్కనపెట్టి పేదలందరూ డబుల్‌బెడ్ రూమ్ పైన ఆధారపడే విధంగా చేయడంతో పది సంవత్సరాలుగా అనేక గ్రామాల్లో ఇండ్లు లేని పేదవాళ్లు కనీసం ఇళ్ల స్థలం పొందే అవకాశం కూడా లేకుండా పోయింది. హైదరాబాద్‌తో సహా ముఖ్య నగరాల్లో మినహా గ్రామీణ ప్రాంతాల్లో డబల్‌బెడ్రూంలో పథకం పూర్తిగా అబాసుపాలు అయ్యింది. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించకపూర్వం వైస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో వైస్ తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అనేక గ్రామాల్లో పేదలు ఇండ్లు నిర్మించుకున్నారు.

**- ఇందిరమ్మ పథకం కింద గ్రామం ఎంపిక అయితే చాలు -**

ఇందిరమ్మ గ్రామం లేదా డివిజన్ ఇలా ఎక్కడైనా ఎంపికైతే ఆ గ్రామంలో ఇల్లు లేని పేదలను అధికారులు స్వయంగా కలుసుకొని వారి వివరాలు తెలుసుకొని ఆయా పేదలకు ఇండ్లు మంజూరు చేశారు. ఈ పథకంలో గొప్పవిషయం ఏమంటే ఇండ్లు మంజూరు చేసే విషయంలో రాజకీమయ ప్రమేయం ఎంత మాత్రం ఉండేది కాదు. ఎమ్మెల్యే కోటా అని పెట్టి ఆ ఎమ్మెల్యే ఆశీస్సులు ఉన్నపేదవాడికి మాత్రమే ఇల్లు లభించే గత చెడ్డ సాంప్రదాయానికి వైయస్ చెక్ పెట్టారు. ఇందిరిమ్మ గ్రామంలో రాజకీయాలకతీతంగా పేదవాడు ఏ పార్టీవాడైన ఎవరి సిఫారసు లేకుండా అధికారులు ఖచ్చితంగా ఇండ్లు మంజూరు చేసేవారు. నో రికమండేషన్ నో లాటరీ సిస్టం, ఆ పథకం వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఎక్కడి లేని పేరు తెచ్చి పెట్టింది. ఇప్పటికే అనేక గ్రామాల్లో వైఎస్ నిర్మించిన ఎందరు మా ఇండ్లు పటిష్టంగా ఉన్నాయి. ఇందిరమ్మ గ్రామంగా ఎంపికైన ప్రాంతంలో సంతృప్తి చెందే విధంగా పేదలకు ఇండ్ల నిర్మాణం జరిగింది. అప్పట్లో ఆయనపై ప్రతిపక్షాలు చేసిన విమర్శ కూడా ఉంది. ఎందుకంటే అధికంగా మంజూరు చేశారనే విమర్శ వచ్చింది తప్ప పేదలకు చాలీ చాలని విధంగా ఇండ్లు ఇచ్చారు అనే పేరు రాలేదు. కాగా ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ పాలన వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభమవుతోంది. అయితే ఈ పథకంలో తొలిదశలో సొంతంగా 100 గజాల ఇండ్ల స్థలం కలిగిన పేదలకు ఇండ్లు మంజూరు చేస్తున్నారు. కాగా ఆ తరువాత సొంతంగా స్థలంలేని పేదలకు కూడా ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఆ స్థలంలో ఇల్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో సహా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పేదలందరికి ఇండ్లు కట్టించే విషయంలో రాష్ట్రంలోని ఇతర జిల్లాల కంటే ముందుంటారు అనే ప్రచారం ఉంది. కాబట్టి ఉమ్మడి జిల్లాకు దాదాపు 35వేల ఇండ్లు వస్తున్నాయని వార్త పేదలకు ఖచ్చితంగా శుభావార్త అని చెప్పవచ్చు.

# అర్చకుల బదిలీలు ఆగమ శాస్త్ర విరుద్ధం

**-మంత్రి పొంగులేటిని కలిసి విన్నవించిన భద్రాచలం శ్రీసీతారామ అర్చక సంఘం**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని శ్రీ భద్రాచలం శ్రీసీతారామ అర్చక సంఘం సభ్యులు సోమవారం ఖమ్మంలోని పొంగులేటి నివాసంలో మర్యాదపూర్వంగా కలిసారు. ముందుగా మంత్రిని శాలువాతో సత్కరించి వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ .. దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన దేవాలయ అర్చకులకు మతపర సిబ్బందిని బదిలీలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులు ఆగమ శాస్త్రానికి విరుద్ధమని, ఆలయాలు కానీ, ఆయా క్షేత్రాలు కానీ ప్రత్యేకమైన ఆగమ శాస్త్రంకు చెంది ఉంటాయని, ఆలయంలో ప్రతిష్టితమైన లేదా స్వయంభు దేవతామూర్తులకు ఏ ఆగమమును అనుసరించి పూజాదికములు ప్రారంభించబడతాయో ఆయా ఆగమములు అనుసరించే పూజలు నిర్వహించు అర్చకులు మాత్రమే అక్కడే సేవలు నిర్వహించాల్సి ఉంటుందని ఆ వినతిపత్రంలో పేర్కొనట్లు వివరించారు. అంతేకాక ఏ వంశమునకు చెందిన అర్చకులు సేవలు నిర్వర్తిస్తున్నారో, ఆ వంశమునకు చెందిన వారే అర్చక సేవలను నిర్వహించాలని ఆగమ శాస్త్రాలు శాసిస్తున్నాయని, అలాగే అర్చకునిగా ఏ ఆలయంలో ఏ ఆగమమును అనుసరించి దీక్ష స్వీకరించి పూజలు నిర్వహిస్తున్నారో అదే దీక్షా విధానంతో ఆ ఆలయములోనే అర్చకుడు పూజలు జరపాలని, ఒకవేళ ఏమైనా కారణాలతో వేసే పద్ధతిలో వేరే అర్చకుని మార్చాల్సి వస్తే మళ్ళీ ఆలయంకు పునఃప్రతిష్ట జరపాలని కూడా ఆగమ శాస్త్రం తెలుపుతుందని వెల్లడించారు. కావున ఒక ఆలయంలో పూజలు చేసే అర్చకులు మరొక ఆలయంలో పనికిరారని, అలాగే ఒకే ఆగమానికి చెందిన ఆలయాలకు చెందిన కూడా పరస్పరం మార్చుటకు పనికిరాదని పేర్కొన్నారు. ఎందుకంటే ఒకే ఆగమానికి చెందిన ఆలయాలలో కూడా ఆయా ఆగమ సంమితలు వివిధములుగా ఉంటాయని, కనుక ఏ సంమితను అనుసరించి అర్చకుడు దీక్షను స్వీకరిస్తాడో దానిని అనుసరించే పూజా విధానంకూడా ఉంటుందని తెలియజేశారు. కావున అర్చకుడు ఏ ఆలయంలో దీక్షితుడై అర్చకత్వము చేస్తున్నాడో అక్కడే జీవితాంతం కొనసాగాల్సి ఉంటుందని మంత్రికి తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తప్పకుండా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని, సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# మంత్రి తుమ్మల కృషి .. రైతుల కల సాకారం

**వేంసూరు రైతుల వర ప్రధాయిని ఎన్టీఆర్ కాలువ**
**ఎన్టీఆర్ ప్రత్యామ్నాయ కాలువ ద్వారా 54 చెరువులకు సాగునీరు**
**బేతుపల్లి చెరువు నీటిని విడుదల చేసిన డా. మట్టా**



**సత్తుపల్లి, జూలూ 15, ప్రభాతవార్త:**
ఏళ్ల తరబడి సాగునీటి సౌకర్యంలేక బీళ్లుగా మారుతున్న వేంసూరు ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని నేటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మదిలో మెదిలిన బేతుపల్లి చె రువు నుండి ఎన్టీఆర్ కాలువ ద్వారా సాగునీరు అందించాలనే కృషి ఫలితంగా నేడు వేంసూరు పై చెరువు గుండా వేంసూరుకు విడుదల చేసిన నీటి ద్వారా రైతాంగం కల సాకారమైనట్లయింది. నాటి తెలుగుదేశం గవర్నమెంట్‌లో కూడా మంత్రిగా పని చేసిన సమయంలో ఎన్టీఆర్ కాలువకు రూపకల్పన చేశారు. దాని ఫలితంగా బేతుపల్లి చెరువులో నిండినటువంటి నీటిని ప్రత్యామ్నాయగా ఎన్టీఆర్ కాలువ ద్వారా వేంసూరు మండలంలోని 48 చెరువులకు, సత్తుపల్లి 6 చెరువులకు మొత్తం 54 చెరువులకు బేతుపల్లి చెరువు ద్వారా వెళ్లే నీరు వల్ల 8 వేల ఎరకాల విస్తీర్ణంలోని వరింపటను రైతులు ద్విగిజయంగా సాగు చేస్తున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అపర భగీరథ యత్నం ఎడారి ప్రాంతంగా ఉన్న వేం సూరు ప్రాంతానికి పై చెరువులకు ఈ చెరువు ద్వారా వెళ్లిన నీటి ద్వారా ఆ యా భూములు సస్యశ్యామలమై మంత్రి తు మ్మల అపర భగీరథ యత్నం దిగ్విజయమైనందుకు మంత్రి తుమ్మలకు వేంసూ రు రైతాంగం కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

**బేతుపల్లి చెరువు నీరు విడుదల :**

మండలంలోని మధ్యదరా ప్రాజెక్టుగా కొనసాగుతున్న బేతుపల్లి పెద్ద చెరువు గత వారం రోజులుగా కు రుస్తున్న వర్షాల ప్రభావం మూలంగా పై నుండి మల్లెపూల వాగు నుండి ఉధృతంగా నీరు బేతుపల్లి చెరువులోకి చేరడంతో చెరువు యొక్క నీటి మట్టం 16 అడుగులకు చేరుకోవడం జరిగింది. నీటితో నిండిన బేతులపల్లి చెరువు జల కల సంతరించుకుంది. 16 అడుగుల నీటి మట్టం చేరడంతో అలుగునీరు పారక ముందే కరువు ప్రాంతమైన వేంసూరు మండల రైతాంగానికి నీరు అందించాలనే దృక్పథంతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ సోమవారం చెరువు వద్ద ప్రత్యేక పూజలు చేసి నీటిని విడుదల చేశారు. ఈ నీరు పై మండలంలోని 48 చెరువులకు నాలుగైదు రోజులలో ఆయా చెరువుల్లోకి నీరు సమృద్ధిగా చేరడంతో రైతాంగం సంతోషంగా వరి సాగు చేసుకునే విధంగా ఈ నీరు ఉపయోగ పడుతుందని డా. మట్టా దయానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్‌శాఖ ఈఈ శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి, వేంసూరు డీఈలు వెంకటేశ్వరరావు, మరియన్న, వర్క్ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నర్సింహారావు, ఇమ్మడి ప్రసాద్, ఎండి కమల్ పాషా, దొడ్డా శ్రీనివాసరావు, పింగలి శామ్యుల్, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు వెల్ది జగన్మోహనరావు, ఫైజుద్దీన్, సోమిరెడ్డి రైతాంగం పాల్గొన్నారు.






## లబ్ధిదారులందరికీ రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలి

### పౌరసరఫరాల శాఖ డీటీ శివకుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15 :*



లబ్ధిదారులందరికీ రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ డీటీ శివకుమార్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు, పినపాక మండలాల్లో రేషన్ షాపులను అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం లబ్ధిదారులకు చేరకుండా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రేషన్ షాపు డీలర్‌లను హెచ్చరించారు. ఎక్కడా కూడా రేషన్ బియ్యంలో ఎలాంటి అక్రమాలు జరగకూడదని, సక్రమంగా సకాలంలో లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందేలా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పినపాక ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15 :*



పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదుల పట్ల ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రతి గ్రామంలో మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైన చోట బ్లీచింగ్, ఫాగింగ్ చేయాలన్నారు. ముఖ్యంగా దోమల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి వ్యాధులను ఆసుపత్రిలలో గుర్తించి వెంటనే మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిం చాలని దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## బుగ్గలో హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం మండలం లోని మారుమూల గిరిజన గ్రామమైన బుగ్గలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పుష్పరాణి, రాంప్రసాద్, ఉమేష్, సుజాత, ప్రియభారతి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15 :** మణుగూరు మండలంలో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నె రవి సోమవారం గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో ఆధార్ కేంద్రాలు లేక ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెన్షన్ దారులు, రైతులు గత నాలుగు నెలలుగా మండలంలో ఆధార్ సెంటర్ పని చేయకపో వడంతో అవస్థలు పడుతున్నారని, అశ్వాపురం, పినపాక మండలాల చుట్టూ తిరుగుతున్నారని ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని త్వరగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని గ్రీవెన్స్‌లో ధరఖాస్తు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఏజెన్సీ ప్రాంతానికి సీతారామా ప్రాజెక్టు సాగు నీరు అందజేయాలి

### డిజైన్ మార్పు వల్ల ఏజెన్సీ ప్రాంతానికి చుక్క సాగు నీరు పారదు

### ఏజెన్సీ రైతుల కోసం డిజైన్ మార్పు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

### గోదావరి జలాల సాదన కమిటీ జేఏసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

### పినపాక ఎమ్మెల్యే పాయంకు గోదావరి జలాల సాదన కమిటీ జేఏసీ కమిటీ వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15 :*





ఏజెన్సీ ప్రాంతం మండలాల ఆయకట్టుకు సీతారామా ప్రాజెక్టు సాగు నీరు అందించాలని కోరుతూ సోమవారం గోదావరి జలాల సాదన జేఏసీ కమిటీ సభ్యులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆధ్వర్యంలో మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ గోదావరి నది జలాలపై నిర్మించే ఎత్తిపోతల పథకం దుమ్ముగూడెం ప్రాజెక్టును 2005లో ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ పేరుతో అప్పటి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన నిర్వహిస్తే ఆతర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామా ప్రాజెక్టుగా నామకరణం చేసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలనే సంకల్పంతో ప్రారంభించినట్లు చెప్పారని ఇప్పుడు ప్రాజెక్టు డిజైన్ మార్పులు చేసి ఏజెన్సీ ప్రాంతానికి చుక్క నీరు రాకుండా చేస్తున్నారన్నారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలో 26 మండలాలకు నీరు అందుతుందని చెప్పి అందులో 10 మైదాన ప్రాంత మండలాల ఆయకట్టుకు మాత్రమే నీరు తీసుకేళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని 16 మండలాలు ఉన్నప్పటికీ చుక్క నీరు అందే పరిస్థితి లేదన్నారు. మారుతున్న ప్రాజెక్టు డైజైన్‌పై అనేక అభ్యంతరాలు వస్తున్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ఏజెన్సీ ప్రాంత రైతులకు తీరని ద్రోహం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంత రైతులు ఈ ప్రాజెక్టు ద్వారా భూములను నష్టపోతున్నారని అయినప్పటికీ ఏజెన్సీ ప్రాంత ఆయకట్టుకు సాగు నీరు దక్కే పరిస్థితి లేదన్నారు. ఇల్లందు నియోజకవర్గ ప్రాంతానికి ముందు సాగు నీరు అవసరాలు తీర్చాలన్నారు. ఆ తర్వాతే బయటి ప్రాంతానికి నీరు తీసుకెళ్లాలన్నారు. పెద్ద ఎత్తున ఏజెన్సీ ప్రాంత రైతాంగం కృష్ణానది ఆయకట్టు గ్యారంటీ కోసం తీసుకెళ్లే నీటిని అడ్డుకోవాలన్నారు. ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంత ప్రజాప్రతినిధులు నోరు విప్పాలని అన్నారు. ఇప్పటికే జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు సాదన కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. అందరికి గోదావరి జలాలు అందాలని అందించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు డిజైన్ వల్ల ఇల్లందు నియోజకవర్గానికి చుక్క నీరు అందే పరిస్థితి లేదన్నారు. దీనిపై డిజైన్ మార్పు ద్వారా ఏజెన్సీ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోదావరి జలాల సాదన కమిటీ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## జీవో నెం.10 రద్దు చేయాలి

### మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు వద్ద అంగన్‌వాడీల ధర్నా

### ముఖ్యమంత్రితో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తా

### పినపాక ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15 :*



జీవో నెం.10 రద్దు చేయాలని, అంగన్‌వాడీ టీచర్‌కు రిటైర్మెంట్ బెనిఫిట్‌గా రూ.2లక్షలు, హెల్పర్‌కు రూ.1లక్ష ఇస్తూ జీవో జారీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీఐటీయూ మణుగూరు, బూర్గంపాడు ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లకు, హెల్పర్‌లకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ సమస్యలు రాష్ట్ర, కేంద్రంతో ముడిపడి ఉన్నాయని అన్నారు. ప్రతి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అవసరమైతే అసెంబ్లీలో కూడా మాట్లాడతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎంవీ అప్పారావు, నెల్లూరి నాగేశ్వరరావు, గద్దల శ్రీనివాసరావు, సత్రపల్లి సాంబశివరావు, హేమలత, కాంతారావు, సావిత్రి, అనసూర్య, భవానీ, ప్రమీలా, సుజాత, నాగమణి, సావిత్రి, మల్లేశ్వరీ, యశోద, రమణ, నాగమణి, సులోచన, లీలా, జమునీసా, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ధరఖాస్తులు సమర్పించు గడువును పొడిగించాలి -టీపీటీఎఫ్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీల గడువును మరొక మూడు రోజులు పొడిగించాలని, ఎడిట్ ఆప్షన్ సౌకర్యాన్ని కల్పించాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పీ.మణెమ్మను తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు బుటారి రాజు ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యుడు మునిగడప రామాచారి కోరారు. సోమవారం గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పీ.మణెమ్మను కలుసుకుని పలు ప్రాతినిధ్యాలు సమర్పించారు. ట్రీట్మెంట్ పొందిన ఉపాధ్యాయులకు వారి కుటుంబసభ్యులకు ప్రభుత్వ ఉత్తర్వులలో తెలుపబడిన వ్యాధులకు మెడికల్ సర్టిఫికేట్లు ఇవ్వబడునట్లు కొత్తగూడెం మెడికల్ బోర్డుకు లేఖ పంపాలని, బదిలీల కంటే ముందు సస్పెన్షన్ ఉన్న ఉపాధ్యాయులను విధులలో పునర్నియమించాలని, రెగ్యులర్ వేకెన్సీలలో సూపర్ న్యూమరరీ ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని, రహదారులు లేని మారుమూల ప్రాంతాలలో గల పాఠశాలలను నాలుగవ కేటగిరిగా చేర్చి ఐదు పాయింట్లు ఇవ్వాలని, బాలికల పాఠశాలలో పనిచేస్తున్న పురుష ఉపాధ్యాయులు బాలికల పాఠశాలకు బదిలీ కాకుండా చూసుకోవాలని, సూపర్ న్యూమరరీ పోస్టు నుంచి రెగ్యులర్ పోస్టులలోనికి సర్దుబాటు చేయబడిన ఉపాధ్యాయులకు పూర్వపు పాఠశాల ఎంటైటిల్‌మెంట్ పాయింట్లు కలపాలని, సూపర్ న్యూమరరి ఉపాధ్యాయులను కన్వర్ట్ ఆశ్రమ పాఠశాలలో సర్దుబాటు చేయాలని, ప్రాతినిధ్యం చేయడం జరిగిందని, ప్రాతినిధ్యాలను పరిశీలించిన గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పీ.మణెమ్మ సానుకూలంగా స్పందించారని తెలిపారు.



# సీతారామ ప్రాజెక్టు నీటిని ఏజెన్సీ ప్రాంతాలకు అందించాలి

## -అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలకు వినతి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సీతారామ ప్రాజెక్టు నీటిని ఏజెన్సీ ప్రాంతాలకు అందించాలని కోరుతూ పినపాక, భద్రాచలం, ఇల్లెందు ఎమ్మెల్యేలకు అఖిలపక్షం నాయకులు వినతి పత్రాలు అందజేశారు. సోమవారం ఈ మేరకు అఖిలపక్షం నాయకులు గుమ్మడి నర్సయ్య, బందం నాగయ్య, ఆలేటి కిరణ్, నూతలపాటి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేలను కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006వ సంవత్సరంలో దుమ్ముగూడెం ప్రాజెక్టును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఇందిరారాజీవ్ సాగర్ పేరుతో శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావం తరువాత ముఖ్యమంత్రిగా రోళ్లపాడు వద్ద సీతారామ ప్రాజెక్టుపేరుతో కేసీఆర్ ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా శంకుస్థాపన చేశారని తెలిపారు. ప్రస్తుతం పాలకులు స్వార్ధపూరిత రాజకీయాలతో ప్రాజెక్టు డిజైన్లను మార్పులు చేస్తూ ఏజెన్సీ ప్రాంతాలకు నీరు రాకుండా చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత డిజైన్ వల్ల మొదటి దశలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల పరిధిలోని 26 మండలాలకు నీరు అందుతుందని అనంతరం మిగితా ప్రంతాలకు విస్తరింపజేస్తామని అందులో 16ఏజెన్సీ ప్రాంతా మండలాలు ఉన్నప్పటికీ మైదాన ప్రాంత 10 మండలాల ఆయకట్టులో సగం కూడా ఉండవన్నారు. సీతారమ ప్రాజెక్టు కింద పేర్కన్న ఆయకట్టులో మూడింట రెండువంతుల పాతాయకట్టు స్థిరీకరణకే కేటాయించారని మొత్తం 67438 ఎకరాల సాగు ప్రతిపాదనతో డిజైన్ చేసిన ఈ ప్రాజెక్టు ఆయకట్టులో 460000 ఎకరాలు ప్రస్తుత ఖమ్మం జిల్లా పరిధిలోనివేనని 314387 ఎకరాలు పాత ఆయకట్టు స్థిరీకరణ కోసమే డిజైన్ చేశారన్నారు. క్రమక్రమంగా మారుతూ వస్తున్న డిజైన్లపై అనేక అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నప్పటికీ పాలకులు ఏమి పట్టించుకోకుండా తాఫీగా పనులు నడిపిస్తూ ఏజెన్సీ ప్రాంత రైతులకు తీరని ద్రోహం చేస్తున్నారన్నారు. గోదావరి నది జలాలపై నిర్మించే సాతారం ప్రాజెక్టు కాలువలవల్ల పంపు హౌసులు, సంపుల వల్ల ఏజెన్సీ ప్రాంత రైతాంగం భూములను నష్టపోతున్నారని నష్టపోతున్న వారిని ప్రథమ లబ్ధిదారులుగా గుర్తించాలని పేర్కొంటున్నా పాలకులు దానిని పెడచెవిన పెడుతున్నారని అన్నారు. గోదావరి జలాలను కృష్ణానది ఆయకట్టు గ్యారెంటీ కోసం తీసుకెళ్ళడం కంటే ముందు ఇల్లెందు నియోజకవర్గానికి సాగునీరు అవసరాలు తీర్చాలని లేని పక్షంలో ఇల్లెందు రైతాంగం ప్రతిఘటిస్తుందని అన్నారు. ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా సమస్యపై గళం విప్పాలని అందులో బాగంగానే జిల్లా ఎమ్మెల్యేలకు, మంత్రులకు వినతులు అందిస్తున్నామ్నారు. ఇప్పటికైనా రిడిజైన్‌ను మార్చి ఇల్లెందు ఏజెన్సీ ప్రాంతానికి నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అంగన్‌వాడీల సమస్యలపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు దర్నా చేపట్టారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయం వద్ద టెంట్‌ను ఏర్పాటు చేసి నియోజవర్గం వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీలు సిఐటియూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటీయూ జిల్లా నేతలు ఈసం వెకంటమ్మ, అబ్దుల్ నభి మాట్లాడుతూ జీవో నెంబర్ 10ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలను బలవంతపు పదవి విరమణ ఆపివేయాలని అన్నారు. పదవి విరమణ పొందిన అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనంలో సగం ఫించన్‌గా అందించాలని, పెండింగ్‌లో ఉన్న



బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే కాˆంపు కార్యాలయాల ఎదుట రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పక్షంలో ఉన్న సమయంలో అంగన్‌వాడీలు దర్నా చేస్తుంటే అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారని నేడు హామీలను విస్మరించారని తెలిపారు. ఇప్పటికైనా అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో గత ప్రభుత్వానికి పట్టిన దుస్థితే నేటి ప్రభుత్వానికి పడుతుందని అన్నారు. అంగన్‌వాడీల ధర్నా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య ధర్నా నిర్వహిస్తున్న టెంట్ వద్దకు వచ్చి సమస్యలను తెలుసుకుని త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో అంగన్‌వాడీల సమస్యలపై మాట్లాడుతానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కల్లేపల్లి మరియా, తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్, కాళంగి హరికృష్ణ, బయ్యా అభిమన్యు, రాంబాయి, ఫాతిమా, పాయం సారమ్మ, ధనమ్మ, కొమరం జయశ్రీ, ఆలేటి సంధ్య, సోమలక్ష్మి, అరుణ, అలివేలు, మంగ, దీప్తి, యాదమ్మ, వెంకటమ్మ, తిరుమల, సుభద్ర, పద్మ, దయావతి తదితరులు పాల్గొన్నారు.

# కాంప్లెక్స్‌ల ఆదాయంలో పాఠశాలకు 40శాతం కేటాయించాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంలోని మెయిన్‌రోడ్ ఉన్నత పాఠశాల స్థలంలో నిర్మించిన దుఖాణాల సముదాయం నుంచి వచ్చే ఆదాయంలో పాఠశాల అభివృద్ధికి 40శాతం కేటాయించాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్‌ఎఫ్, పీడీఎస్‌యూ నాయకులు బయ్యా అభిమన్యు, జె.గణేశ్, గంగాధర గణేశ్, సాయి అన్నారు. సోమవారం ఈ మేరకు ఇల్లెందు మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల



అభివృద్ధికి వచ్చే ఆదాయంలో 40శాతం కేటాయించాలని పాలకవర్గాన్ని కోరితే ఎటువంటి ఆదాయం రావడం లేదని పేర్కొంటున్నారని ఇదే విషయాన్ని సంబంధిత కాంప్లెక్స్‌లలో ఉండే వారిని అడిగితే ప్రతి నెల తాము డబ్బులు చెల్లిస్తున్నామని పేర్కొంటున్నారని తెలిపారు. కాంప్లెక్స్‌ల ద్వారా వచ్చే ఆదాయంతో పాఠశాల అభివృద్ధికి కేటాయిస్తే భవనం మరమ్మత్తులు, స్కావింజర్ పనులు తదితర సమస్యలను పరిష్కరించుకోవచ్చని పాఠశాలను మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. పాలవర్గం అనుసరిస్తున్న తీరు సరైంది కాదని పద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలపై చిన్నచూపు తగదని అన్నారు. ఇప్పటికైనా వచ్చే ఆదాయంలో 40శాతం పాఠశాల అభివృద్ధికి కేటాయించాలని డిమాండ్ చేశారు.

## స్మశానవాటికకు వెళ్లే వంతెనను త్వరలోనే పూర్తి చేస్తాం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

పురపాలకం పరిధిలోని 2వ వార్డు ఇల్లెందులపాడు స్మశానవాటికకు వెళ్లే దారిలోగల బ్రిడ్జిని త్వరలోనే పూర్తి చేస్తామని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని 2వ, 18వ వార్డులలో శానిటేషన్ డ్రైవల్‌బాగంగా ఆయన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జిని పరిశీలించిన ఆయన త్వరలోనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి వార్డు ప్రజల సమస్యలను



పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం 18వ వార్డులోని పట్టణ ప్రకృతి వనంలో పూర్తిగా పిచ్చి మొక్కలు పెరగడంతో వెంటనే తొలగించాలని, కాలువల్లో పేరుకుపోయిన మట్టిని జేసీబీతో తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాబోలు స్వాతి, కటకం పద్మావతి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# న్యాయవాదులు ఆరోగ్యంగా ఉంటే కక్షిదారులకు న్యాయం జరుగుతుంది



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

న్యాయవాదులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే తమ వద్దకు వచ్చే కక్షిదారులకు న్యాయం జరుగుతుందని ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్ల కీర్తిచంద్రికరెడ్డి అన్నారు. సోమవారం ఇల్లెందు బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2024-25 సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం న్యాయవాదులకు జారీచేసిన హెల్త్‌కార్డులను న్యాయమూర్తి కీర్తిచంద్రికరెడ్డి న్యాయవాదులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ హెల్త్‌కార్డులను న్యాయవాదులతో పాటు కుటుంబ సభ్యులు అర్హులేనని తెలిపారు. రూ.2లక్షల వరకు ఈ హెల్త్‌కార్డు ఉపయోగపడుతుందని న్యాయవాదులు ఈ హెల్త్‌కార్డుల అవసరం రాకుండా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఏవైనా అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ఈ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోర్టు నందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియోషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్, ప్రధాన కార్యదర్శి కాంపల్లి ఉమామహేశ్వర్‌రావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తీక్, కోశాధికారి సీహెచ్ నవీన్‌కుమార్, ఎన్.చెన్నకేశవరావు, మల్లికార్జునరావు, ఎస్.వెంకటనర్సయ్య, దంతాల ఆనంద్, పి.బాలకృష్ణ, టి.మహేశ్వర్‌రావు, యండి.కాసీం ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్.డి.రబ్బాని, ఎం.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రత ధోరణి కార్యక్రమం ఎంతో అవసరం




ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

గనిలో సురక్షితమైన, ఆరోగ్యకరమైన పవని వాతావరణాన్ని సృష్టించడంలో భద్రత ధోరణి కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఇల్లెందు ఏరియా జీఎం జాన్.ఆనంద్ అన్నారు. సోమవారం యం.వి.టి.సి ఆధ్వర్యంలో ఏరియాలోని వివిధ గనులు, విభాగాల వర్స్ మ్యాన్ ఇన్స్పెక్టర్స్, ఫిట్ సేఫ్టీ కమిటీ సభ్యుల భద్రత ధోరణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సంభవ్య ప్రమాదాలను గుర్తించడానికి వాటిని నిర్మూలించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను ఉద్యోగులకు అందించడం వల్ల ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఉద్యోగులను రక్షించుటకు ఉత్పాదకతను ప్రోత్సహించేందుకు సైతం దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఉద్యోగి ప్రమాదాలపై, రిస్క్‌మేనేజ్‌మెంట్, సేఫ్టీ ఆపరేటింగ్ సిస్టం సంస్థ నందు అవలంభిస్తున్న నూతన టెక్నాలజీ రెగ్యూలేషన్, మైన్స్ యాక్ట్ తదితర ప్రతి విషయలో అవగాహన పెంచుకోవాలని ఫలితంగా సంస్థలో ఎటువంటి ప్రమాదాలు లేకుండా నివారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, యం.వి.టి.సి మేనేజర్ మహేశ్, గుర్తింపు సంఘం నాయకులు బ్రాంచి కార్యదర్శి ఎం.డి.నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం బ్రాంచి కార్యదర్శి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తగా ఉండాలి




అన్నపురెడ్డిపల్లి, జులై 15, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత శుభ్రతతో పాటు, పరిసరాలను శుభ్రంగాఉంచుకోవాలని వైద్యాధికారి ప్రియాంక సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికలగురుకుల పాఠశాల, కోయ కట్టుగూడెం గ్రామాలలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 56 మందిని పరీక్షించగా 9 మంది జ్వరపీడుతులను గుర్తించి వారికి మందులు అందజేశారు. విద్యార్థినిలకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. వైద్యాధికారి వెంట సిబ్బంది కృష్ణయ్య, శారారాణి, చంద్రకాంత, దుర్గాభవాని ఉన్నారు.

## అమ్మమాట - అంగన్‌వాడీ బాట



అన్నపురెడ్డిపల్లి, జులై 15, ప్రభాతవార్త

మండలంలో సోమవారం అమ్మమాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని సూపర్వైజర్లు గంగాజలం, అరుణలునిర్వహించారు. పెద్దిరెడ్డిగూడెం గ్రామంలో అరుణ, తొట్టిపంపు గ్రామంలో గంగాజల ర్యాలీగా ఇంటింటికీ వెళ్ళి రెండున్నర స ంవత్సరాల వయసు ఉన్న చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని, వారి భవితకు పునాది వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి 20 వ తారీఖు వరకు అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోబడిబాట నిర్వహించటం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎమ్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలుపాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

వైరా,జులై15,ప్రభాతవార్త:



వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం సహాయ నిధి రిలీఫ్‌ఫండ్ లబ్దిదారులైన 59మందికి సిఎం సహాయ నిధి చెక్కులను శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ అనారోగ్యానికి గురై వారు చికిత్స నిమిత్తం సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నన ప్రతిఒక్కరికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను సిఎం సహాయ నిధి ద్వారా అందించడం జరుగుతుందని సహాయ ప్రతి ఒక్కరూ వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయం క్రింద ఈ యొక్క ఫండ్‌ను అందించడం ఫండ్‌ను ఉపయోగించుకొని మీ ఆరోగ్యాలను సుభిక్షంగా ఉంచుకోవాలని ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ఆరోగ్యానికి కావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ యొక్క సిఎం రిలీఫ్‌ఫండ్ అందిన ప్రతిఒక్కరికి ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని నమ్ముతున్నానని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏన్కూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏన్కూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగీలాల్‌నాయక్, రాష్ట్ర మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా పురపాలక చైర్మన్ సూతకాని జైపాల్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, పాలేటి నర్సింహరావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బొళ్ళ గంగారావు, బత్తుల గీత, శ్రీను, కట్ల సంతోష్, శీలం చంద్రశేఖర్‌రెడ్డి, పసుపులేటి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కుడుములపాడులో ఆరోగ్య శిబిరం

అశ్వారావుపేట రూరల్, జూలై 15 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కుడుములపాడు గ్రామంలో సోమవారం ఆరోగ్యశిబిరం నిర్వహించడం జరిగింది. వైద్యాధికారి రాందాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 35 మందికి వివిధ పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. అలాగే వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వలను తొలగించి దోమల వృద్ధిని అరికట్టేందుకు సహకరించాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో గృహ సందర్శన చేసి దోమల నివారణకు చేపట్టే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు, హెచ్ఇఓ రాజు, పర్యవేక్షకులు శ్రీనివాస్, ఆరోగ్య సహాయకులు రవి, వెంకటలక్ష్మి, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## ప్రైవేట్ తరహా విద్య అందించడమే ముఖ్య ఉద్దేశ్యం



అశ్వారావుపేట రూరల్, జూలై 15 ప్రభాతవార్త:

ఐసిడిఎస్ ద్వారా పేద పిల్లలకు ప్రైవేట్ తరహా విద్యను అందించడమే ఐసిడిఎస్ ముఖ్య ఉద్దేశ్యమని సిడిపిఓ రోజారాణి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని జమ్మిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో ఈనెల 20వ తేదీ వరకూ ఈ కార్యక్రమం నిర్వహించి అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను నమోదు చేయడం, చదువు, ఆరోగ్యం, క్రీడలు, సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ నూతన విద్యా విధానం ద్వారా పిల్లలు ఆకర్షితులు అయ్యేలా నేర్పించడం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కల చొరవతో పిల్లలకు యూనిఫామ్‌లు కూడా త్వరలో అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు వరలక్ష్మి, పద్మావతి, అంగన్‌వాడీ టీచర్ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బస్ సర్వీస్‌లు పెంచాలి, గంజాయి నియంత్రించాలి



అశ్వారావుపేట రూరల్, జూలై 15 ప్రభాతవార్త:

ఫ్రీ బస్‌ల వలన పెరుగుతున్న జనాభా నేపథ్యంలో బస్ సర్వీస్‌ల సంఖ్య పెంచాలని పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కెచ్చెల కల్పన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక ప్రజాపంథా కార్యాలయంలో పిఓడబ్ల్యూ, పివైఎల్ డివిజన్ కమిటీల సమావేశం గోకినేపల్లి గంగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న విష జ్వరాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమై వైద్యశిబిరాలను నిర్వహించాని, దోమ తెరలు పెంచాలని, ఇంటింటికి ర్యాపిడ్ ఫీవర్ సర్వేలు నిర్వహించాలని కోరారు. మద్యం, గంజాయి, డ్రగ్స్ వలన పసి పిల్లలపై అత్యాచారాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టాలని, చట్టాలు కఠినంగా అమలు చేసి దోషులను శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, తోడెం దుర్గమ్మ, కంగాల భూలక్ష్మి, కొల్హూరి పద్మ, కోండ్రు లక్ష్మి, కంగాల వీరమ్మ, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దొంగ దొరికాడు

వైరా,జులై15,ప్రభాతవార్త:



వైరా పాత బస్టాండ్ సెంటర్ నందు పోలీసులు, వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యకినత తన ట్రాలీ ఆటోతో ఖమ్మం వైపు వెళుతూ పోలీసు వాపిన అతను తన ట్రాలీ ఆటోను ఆపకుండా వెళ్లిన అతనిని వైరా పోలీసు వారు వెంబడించి పట్టుకొని తనిఖీ చేయగా తన ఆటోలో గ్రీన్‌ఫీల్డ్ హైవే సంస్థకు చెందిన అల్యూమినియం వైరు ఉండగా దాని గురించి విచారించగా తన పేరు మునగాల నర్సింహారావు ఇందిరమ్మ కాలనీ వైరా అని తెలపాడు. ఐదు రోజుల క్రితం ఏఎంసి మార్కెట్ ఎదురుగా ఉన్న ఫ్రెండ్స్ రెస్టారెంట్ గౌడాన్‌లోని వైరు దొంగిలించానని తెలిపాడు, పోలీసులు వైరును సదరు వ్యక్తిని స్వాధీనపరచుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల ధర్నా






దమ్మపేట, జూలై 15 ప్రభాతవార్త:

మండలంలోని గండుగులపల్లిలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్‌లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఐసిడిఎస్ అధికారులు 65ఏళ్ళు నిండిన అంగన్‌వాడీ టీచర్, హెల్పర్‌లతో బలవంతంగా సంతకాలు చేయించుకొని ఇకనుండి ఉద్యోగంలో కొనసాగ రాదని ఎటువంటి బెనిఫిట్స్ ఇవ్వకుండానే వెళ్ళగొడుతున్నారని అన్నారు. అంగన్‌వాడీలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించి అంగన్‌వాడీ టీచర్‌లకు రూ.2లక్షలు, హెల్పర్‌లకు రూ.1లక్ష ఇవ్వాలని, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని, పాత పద్ధతిలో ప్రమోషన్‌లు కల్పించాలని, పర్మినెంట్ చేయాలని, ఆరోగ్య లక్ష్మి మెస్ చార్జీలు పెంచాలని, బిఎల్ఓ డ్యూటీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే అందుబాటులో లేక పోవడంతో పిఎ కోర్స రవికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సూరమ్మ, జ్యోతి, శాంతి, రాధ, కృష్ణవేణి, రాజేశ్వరి, రాజ్యలక్ష్మి,వెంటేశ్వరమ్మ,ప్రవీణ పాల్గొన్నారు.

## పోడు పట్టాలు ఇప్పించాలని వినతి



దమ్మపేట, జూలై 15 ప్రభాతవార్త:

మండలంలోని గండుగులపల్లి, మొండివర్రె గ్రామాలకు చెందిన గిరిజన రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఐటిడిఎ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేశారు. సోమవారం భద్రాచలం ఐటిడిఎ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పోడు పట్టాలు రాని రెండు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొని ఎపిఒ డేవిడ్ రాజుకు వినతిపత్రం అందజేశారు. పట్టాలు రాక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎపిఒ మాట్లాడుతూ పట్టాలు ఇవ్వడంలో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించి వెంటనే పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎంపిపి సోయం ప్రసాద్, కాసాని నాగ ప్రసాద్, సుశీల, ప్రసాద్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

అశ్వారావుపేట టౌన్, జూలై 15 ప్రభాతవార్త:



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జాతీయ నాయకులు కెచ్చెల రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం ఆరు గ్యారెంటీల అమలును డిమాండ్ చేస్తూ రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు ఇవ్వాలని, పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. సంబంధిత డిమాండ్‌లపై ఈనెల 22న మండల కేంద్రాల్లో, 29న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేసి సంబంధిత అధికారులకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు గోకినేపల్లి ప్రభాకర్, వాసం బుచ్చిరాజు, కంగాల భూలక్ష్మి, జి గంగ, వీరమ్మ, నర్సమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమణదారులను తొలగించి పట్టాదారులకు న్యాయం చేయండి

## బాధిత రైతులు అదనపు కలెక్టర్‌కు వినతి

**కారేపల్లి, జూలై 15, (ప్రభాతవార్త) :**
సింగరేణి మండలం కమలాపురం గ్రామానికి చెందిన పలువురు భూములను కబ్జా చేసి ఆక్రమించారని వారిని తొలగించి గతంలో పట్టాలు జారీ చేసిన రైతులకు ఆ భూములను అప్పగించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో బాధిత రైతులు అదనపు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేసి తమ గోడును విన్నవించుకున్నారు. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం... కమలాపురం రెవిన్యూ పరిధిలో అసైన్‌మెంట్ భూమి 147 సర్వే నెంబర్ గల భూమిని పలువురు ఆక్రమించారని వారిని తొలగించి గతంలో పట్టాలిచ్చిన వారికి భూములు అప్పగించాలని కోరారు. 1995లో సింగరేణి





మండలం కమలాపురం రెవిన్యూలో ఎస్టీ గిరిజనులకు 147 సర్వే నెం, ప్రభుత్వ భూమిని 18 మంది రైతులకు పట్టాలిచ్చారు. గాని భూమిని చూపించలేదు. అయితే 2011లో మేకలతండా, దుబ్బతండా గిరిజనులకు పట్టాలిచ్చిన వారికి కూడా భూమిని అన్నారు. అట్టి భూమి పై ప్రస్తుతం గిరిజనేతరులు సొంత భూములు (పట్టు) ఉన్న గిరిజనులు ఆక్రమించుకుని సేద్యం చేస్తున్నట్లు తెలిపారు. కాగా అర్హులైన పట్టాలు పొంది ఉన్న వారిని భూమిపై రానియ్యకుండా దౌర్జన్యం చేస్తున్నారని జిల్లా ఉన్నతాధికారులు తక్షణం పరిశీలించి ఆక్రమణ దారులను తొలగించి అర్హులైన పేద గిరిజనులకు అప్పగించాలని కోరుతున్నారు. అదనపు కలెక్టర్‌ను కలిసిన వారిలో కమలాపురం మేకలతండా, దుబ్బతండా గ్రామాల బాధిత రైతులు అఖిలపక్ష నాయకులు గుగులోతు మంగ్య నాయక్, గుగులోత్ శ్రీను, గుగులోతు తేజానాయక్, దరావత్ సక్రునాయక్, బానోత్ బన్సిలాల్ నాయక్, సపావట్ రమేష్, బానోత్ నందరాం, భూక్యా భగవాన్‌దాస్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగరం సెక్టార్‌లో అంగన్వాడీ బాట ర్యాలీ

**కారేపల్లి, జూలై 15, (ప్రభాతవార్త) :**
సింగరేణి మండలం గాంధీనగరం అంగన్వాడీ సెక్టార్‌లో సోమవారం అమ్మ మాట అంగన్వాడీ బాట ర్యాలీ నిర్వహించారు. గాంధీనగర్ సెక్టార్‌లో కొమ్ముగూడెం, సీతారాంపురం గ్రామ పంచాయితీలలో చిన్నారులు, సిబ్బంది, అంగన్వాడీ బాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్‌వైజర్ బి సుభద్ర మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి అమ్మమాట 6 అంగ్గన్వాడీ బాట కార్యక్రమాన్ని తెలిపారు. గ్రామాల్లో రెండున్నర



ఏళ్ళు దాటిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లోని ప్రీప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఇందు కోసం కొత్తగా ప్రీ ప్రైమరీ సిలబస్సు కేసీఆర్ అన్నారు. చిన్నారుల్ని గుర్తించి ఈ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేర్పించేందుకు ఈ నెల 15 నుంచి 20వరకు అమ్మ మాట - అంగన్వాడీ బాట పేరిట ప్రత్యేక కార్యక్రమం చేపట్టడంతో పాటు ఈ కార్యక్రమం చివరిరోజున 20వ తేదీన సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం పంచాయితీ కార్యదర్శి ఉష, అంగన్వాడీ టీచర్లు తులసి, శకుంతల, అనిత, శ్యామల, సుజాత, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకంలో సవరణలు

## లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోండి....

**కారేపల్లి, జూలై 15, (ప్రభాతవార్త) :**
గృహజ్యోతి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్‌కు అవకాశం ఇవ్వడంతో లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కారేపల్లి కార్యదర్శి యాకా లక్ష్మీ సోమవారం పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గృహజ్యోతి పథకం లబ్దిదారులు తమ ప్రజా పాలన దరఖాస్తులతో కార్యాలయంలో క్యూ కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... 6గ్యారంటీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మీ పథకం విషయంలో ప్రజాపాలన దరఖాస్తులలో కొన్ని తప్పులు జరిగాయని పేర్కొన్నారు. ఆ తప్పిదాల వల్ల కొంత మంది గృహజ్యోతి పథకానికి అర్హులైనప్పటికి ఆ పథకం అందడం లేదని విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం మరలా ఎడిట్ ఆప్షన్‌ను సోమవారం నుండి విడుదల చేసిందన్నారు. ప్రజా పాలన దరఖాస్తులలో కరెంట్ మీటర్ నెంబరు ఒకరి నెంబరుకు బదులుగా ఇంకొకరికి తప్పుగా



నమోదైన దరఖాస్తులు సరి చేసుకునే విధంగా అవకాశం కల్పించిందని తెలిపారు. మండల పరిధిలో అర్హులైన పథకం అందని వారు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి సరి చేసుకొని పతకం ద్వారా లబ్ది పొందవచ్చని సూచించారు.

# అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి...

**కారేపల్లి, జూలై 15, (ప్రభాతవార్త) :**
అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని జీపీ నెంబర్ 10ని రద్దు చేయడంతో పాటు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంచుతూ వీఆర్ఎస్ సౌకర్యం కలిస్తూ కొత్త జీవ్ 1 ఇవ్వాలని కోరుతూ వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అంగన్వాడీ సిబ్బంది సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న హెల్పర్లకు పాత పద్ధతిలోనే అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు పద్ధతిలోనే ప్రమోషన్ ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. గతంలో 24రోజుల సమ్మె సందర్భంగా మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయడంతో పాటు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రభుత్వ నెరవేర్చాలని కోరారు. పీఆర్సీ ఎరియర్స్ 2021 జూలై, అక్టోబర్, నవంబర్ 3 నెలలవి వెంటనే చెల్లించాలన్నారు. ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి, బలోపేతం చేయాలని, పక్కా భవనాలు, మౌలిక వసతులు కల్పించడంతో పాటు బీఎల్ డ్యూటీలు రద్దు చేయాలన్నారు. ఐసీడీఎస్‌కు సంబంధం లేని పనులను చేయించకూడదని ఈ సమస్య



పరిష్కారం కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు నిర్ణయం చేయడంతో పాటు కారుణ్య నియామకాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది జి కోటమ్మ, సుజాత, సావిత్రి, పాపారాణి, ఎస్ కోటమ్మ, నాగమణి, టి అనంతమ్మ, రంగమ్మ, పిచ్చమ్మలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా పీర్ల పండుగ వాతావరణం

**కారేపల్లి, జూలై 15, (ప్రభాతవార్త) :**
ఎంతో భక్తిశ్రద్ధలతో, నిష్ఠనియమాలతో, పవిత్ర ఆత్మతో, పూజించుకునే పీర్లను శుక్రవారం పీర్లచావిడి నుంచి భక్తుల దర్శనార్ధం అగ్ని గుండాలను తొక్కుకుంటూ బయటకు రావడం జరిగింది. వివరాల్లోకి వెళితే... ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గుంపెళ్ళగూడెం గ్రామంలో ఎన్నో ఏళ్ళ నుండి బానోత్ రఘు, శోభన్‌నాయక్, రమేష్, లాలూ, వాస్రం, కుటుంబ సభ్యుల నుండి పూజించబడుతున్న లాల్‌సాబ్, రాదహుస్సైన్, బారి ఎమామ్ పీర్లను శుక్రవారం అగ్నిగుండాలు తొక్కుకుంటూ పూజారులు బయటకు తీమడం జరిగింది. 11రోజుల పాటు జరుపుకునే ఈ పండుగను మొహరం రోజుతో ముగిస్తారు. ఈ పీర్లను పూజించడానికి ఇతర జిల్లాల నుండి కాకుండా



సరిహద్దు రాష్ట్రాల నుండి కూడా భక్తులు రావడం విశేషం.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# రావోజితండాలో వనమహోత్సవం

**కారేపల్లి, జూలై 15, (ప్రభాతవార్త) :**



సింగరేణి మండలం రావోజి తండా గ్రామ పంచాయితీలో సోమవారం వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ పరిధిలోని మల్లన్నగూడెం గ్రామానికి వెళ్ళే మూలమలుపు రహదారి నుండి మల్లన్నగూడెం వరకు 400ల మొక్కలను నాటడం ప్రారంభించారు. పంచాయితీ కార్యదర్శి ఆంగోతు రఘు, సిబ్బంది, ఉపాధి హామీ కూలీల పర్యవేక్షణలో మొక్కలను నాటడంతో పాటు చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవంలో భాగంగా గ్రామ పంచాయితీకి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ప్రధానంగా రహదారుల ప్రక్కన ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన చెట్లకు సంరక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంచాయితీలో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో చెట్లను నాటడంతో పాటు ప్రతి ఇంటిలో చెట్లు పెంచేందుకు అవగాహన కల్పిస్తామన్నారు. చెట్ల పరిరక్షణతోనే వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించవచ్చని ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని అర్ధం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**కారేపల్లి, జూలై 15, (ప్రభాతవార్త) :**



సింగరేణి మండలానికి చెందిన పలువురికి సోమవారం వైరా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల కారణాల రీత్యా ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకున్న 15మంది లబ్దిదారులకు మంజూరన పైకం చెక్కులను ఎమ్మెల్యే అందజేసి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయనిధి పారదర్శకంగా అర్హులకు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే వేగంగా లబ్దిదారుడికి చెక్కు అందే విధంగా ప్రభుత్వ చర్యలు చేపట్టిందన్నారు. ఈ క్రమంలో గత ప్రభుత్వంలో ఉన్న దళారులకు అడ్డుకట్ట వేసినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దారావత్ వినోద్ నాయక్, సింగరేణి మండల సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంగారంలో అక్రమ కట్టడాలు

**కళ్లు మూసుకున్న పంచాయతీ రాజ్‌శాఖ**
**ఎండివోకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**

*సత్తుపల్లి, జూలై 15, ప్రభాతవార్త:*





గ్రామాల్లో సామాన్యుడు అనుమతులు లేకుండా ఏ నిర్మాణాలు చేపట్టినా జులుం జులిపించే యంత్రాంగం గ్రామంలో బలవంతుడు అనుమతులు లేకుండా రెండు నెలల నుండి కట్టడాలు కొనసాగుస్తున్నా కానీ, గ్రామస్తులు ఫిర్యాదు చేసేంత వరకు అధికారులు కల్లు తెరవలేదని ఆశాఖపై ప్రజలు విరుసుకుపడుతున్నారు. వివరాల ప్రకారం సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో 130/ అ సర్వేనెంబర్‌లో రెండున్నర కుంటల విస్తీర్ణంలో మందపాటి శ్రీనివాసరెడ్డి (వాసురెడ్డి) గుట్ట బజారులో అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని గ్రామానికి చెందిన కోలగట్ల చెన్నకేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు సోమవారం ఎండివో సీహెచ్. నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ఏ విధమైనా పనులు చేపట్టాలన్నా 2018 పంచాయతీ రాజ్ యాక్ట ప్రకారం గ్రామ పంచాయతీశాఖ అనుమతి తీసుకొని అట్టి పనులు ప్రారంభించాలని నిబంధనలు ఖచ్చితంగా చెబుతున్నప్పటికీ ఇక్కడ రెండు నెలల నుండి ఏవిధమైన అనుమతులు లేకుండా పైన తెలిపిన వ్యక్తి నిర్మిస్తున్న కట్టడాలను ఎందుకు నిలుపుదల చేయలేదని ఆ శాఖ తీరుపై గ్రామస్తులు లిఖిత పూర్వకంగా చర్యలు తీసుకోవాలని ఎండిఓకు ఫిర్యాదు చేయడం జరిగింది. వ్యవసాయ భూమిగా ఉన్న ఇదే ఇదే ప్రాంతంలో ఇల్లు నిర్మించుకోవాలంటే వ్యవసాయేతర భూమిగా (నాల పర్మిషన్) ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అలాంటి అనుమతులు తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా ఈ నిర్మాణాలు చేపడుతున్నారని, అదే కాకుండా ఈ ప్రదేశం అస్సైన్డ్ భూమిగా ఉందని, ఈ భూమిని అధికారులు సైతం నాలా పర్మిషన్ ఎలా ఇస్తారని గ్రామస్తులు ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి కట్టడాలు పైన తెలిపిన సదరు వ్యక్తి ఎన్నో నిర్మాణాలు చేపట్టారని వాటిపై కూడా త్వరలో వెలికి తీసి అధికారులకు ఫిర్యాదు చేస్తామని, ఈ విషయమై జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం ఇల్లు నిర్మిస్తున్న మందపాటి శ్రీనివాసరెడ్డిని గ్రామస్తులు ఇచ్చినటువంటి ఫిర్యాదు గురించి ప్రభాతవార్త సోమవారం అడగ్గా, అది తన పట్టా భూమి అని అన్ని ఆధారాలతోనే తాను ఇల్లు నిర్మిస్తున్నాని తెలిపారు.

## జక్కంపూడిని పరామర్శించిన మట్టా దయానంద్

*తల్లాడ, జులై 15, ప్రభాతవార్త*



తల్లాడ మండలం వెంకటగిరిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కం పూడి కృష్ణమూర్తిని సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరామర్శిం చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## ఉదయ కుటుంబానికి యువ సేవాసమితి రూ.86 వేలు చేయూత

**బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నేత డా. మట్టా అందజేత**



*సత్తుపల్లి, జులై 15, ప్రభాతవార్త:*

సత్తుపల్లి యువసేవా సమితి స్వచ్ఛంద సంస్థను ఏన్కూరు మండలం, టిఎల్ పేట గ్రామానికి చెందిన సగ్గుర్తి ఉదయ్ తండ్రి సగ్గుర్తి రాజా తన నాలుగు సంవత్సరాల కుమారుడు డాబా పై నుండి కిందపడగా, ఆ బాలుడికి వైద్యం చేయిందుకు ఆ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో యువసేవా సమితిని ఆర్థిక సాయం చేయాలని ఆశ్రయించడం జరిగింది. స్పందించిన యువసేవా సమితి దాతల సహకారంతో రూ. 86 వేల 651లు ఆ కుటుంబానికి సత్తుపల్లి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా సోమవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్‌సిపి పొలికల్ కన్వీనర్ అలవాల కరుణాకర్, సుభాష్ ,యువజన సంఘం నాయకులు పిఎల్ ప్రసాద్, యువసేవా సమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు, ఇంచార్జులు ఈదుల ప్రిన్స్, మల్లెల వెంకి, పూర్ణకంటి శ్యామ్, అమర్, జొన్నలగడ్డ అశోక్ తదితరులున్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు వితరణ




*పెనుబల్లి, జులై 15, ప్రభాతవార్త*

లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియం. బంజర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాయకులగూడెం, లంకాసాగర్, సూరయ్య బంజర్, కొండ్రుపాడు, పాత కారాయిగూడెం గ్రామాల్లో ఉన్న పది యూపిఎస్, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు సోమవారం నోట్ పుస్తకాలు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ లయన్ ఎస్.కె. అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ లయన్ శ్రీధరాల సుబ్బారావు, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ నాళ్ల జయరాం, క్లబ్ బాధ్యులు లయన్ నేరేటి బాబురావు, పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నర సంవత్సరాల్లోపు పిల్లలందరిని అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలి



*తల్లాడ, జులై 15, ప్రభాతవార్త*

తల్లాడ పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రం నందు సోమవారం అమ్మ మాట – అంగన్‌వాడీ బాట ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కరుణ మాట్లాడుతూ అంగన్‌వాడీ స్కూల్ పరిధిలో రెండున్నర సంవత్సరాల్లోపు పిల్లలందరిని అంగన్‌వాడీ కేంద్రంలో నర్సరీ క్లాసులకు పంపించాలని, అంగన్‌వాడీ కేంద్రంలో ఆట పాటలతో కూడిన విద్యను అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎఎల్ఎం ఎస్‌సి సభ్యులు, ఎస్‌హెచ్‌జి సభ్యులు, గ్రామంలోని తల్లులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చల్లా తిరుమలాదేవి, అంగన్‌వాడీ టీచర్ శైలజ, గ్రామ మహిళలు, తల్లులు, పిల్లలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## మరమ్మత్తులకు నోచుకోని మంచినీటి బోరు

*కల్లూరు, జులై 15, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో వరి పంట పొలాలకు వెళుతున్న రహదారిలో గత రెండు నెలలుగా మంచినీటి బోరు మరమ్మత్తులకు నోచుకోక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ పనులు ప్రారంభమై నందున పంట పొలాలలో మంచినీరు అవసరమైనప్పుడు త్రాగేందుకు గత కొన్ని సంవత్సరాలుగా అదే మంచినీటి బోరును ఆ ప్రాంతంలో ఉన్న రైతులు వ్యవసాయ కూలీలు ఉపయోగించుకుంటున్నారు. పొలం బాట పట్టిన రైతులకు దాహార్తిని తీర్చేందుకు ఈ బోరు రైతులకు, కూలీలకు ఉపయోగ పడుతుందని, కానీ రెండు నెలలుగా మరమ్మత్తులకు నోచుకోకపోవడం వలన పోచవరం, పెద్దకోరుకొండి, వెన్నవల్లి గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొలంబాట పట్టిన రైతులకు కూలీల దాహార్తిని తీర్చాలని మూడు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


## గృహ జ్యోతిలో సవరణలకు అవకాశం

*కల్లూరు, జులై 15, ప్రభాతవార్త*



గృహ జ్యోతిలో సవరణలకు అవకాశం ప్రభుత్వం కల్పించిందని అట్టి అవకాశాన్ని జీరో బిల్లులకు లబ్ది పొందని వారు అర్హులై ఉంటే , ఆన్‌లైన్‌లో పొరపాట్లు జరిగి ఉంటే సవరణలకు అవకాశం ఉందని విద్యుత్ శాఖ ఏఈలు గణేష్, తిరుపతయ్యలు వినియోగదారులను కోరారు. కల్లూరు మండల పరిధిలోని కల్లూరు, పెద్దకోరుకొండి, బత్తులపల్లి విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో జీరో బిల్లుల కోసం అవకాశం కలిగి ఉందని, కావున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రజాపాలనలో గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వినియోగదారులు ఆన్‌లైన్ పొరపాట్ల వలన ఇప్పటి వరకు గృహజ్యోతి ద్వారా లబ్ది పొందినట్లయితే కల్లూరులోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజాపాలన కేంద్రాల ద్వారా విద్యుత్ సర్వీస్ నెంబర్‌తో సవరించుకోవాలని, సరి చేయించుకోవాలని అదే విధంగా మీ యొక్క సర్వీస్ నెంబర్‌కు రేషన్ కార్డు అనుసంధానమై ఉండాలని తెలిపారు.

## స్వీపర్లకు కనీస వేతన చట్టం అమలుచేయాలి




*కల్లూరు, జులై 15, ప్రభాతవార్త*

కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్ కార్యాలయాల్లో, ఆర్డిఓ కార్యాలయంలో పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతన చట్టం అమలుచేయాలని, ప్రతి నెలా రూ. 18 వేలు వేతనం ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు వెంటనే ఖాతాలలో జమ చేయాలని, ప్రతి నెలా ఐదవ తేదీలోపు వేతనాలను ఖాతాలలో జమ చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ కల్లూరు ఆర్డిఓ కార్యాలయంలో రాజేంద్రకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ వారికి కనీస వేతన చట్టం అమలయ్యే వరకు దశలవారీ పోరాటం చేస్తామని, గత 15 సంవత్సరాలుగా కార్యాలయాలలో స్వీపర్లుగా పనిచేస్తూ వెట్టిచాకిరికి గురవుతున్నామని, వారికి కనీస వేతనం అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు దామాల దయాకర్‌రావు, స్వీపర్లు పున్నంపల్లి సుగుణ, పర్సా వెంకట కృష్ణ, షేక్ మదార్‌బీ, తంబళ్ల అరుణ, తేనె లక్ష్మి, బానోతు నాగమణి, కన్నెపోగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు సరఫరా చేసే తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలను పాటించాలని బ్లీచింగ్, ఆలంను కలిపి అప్రమత్తంగా ఉండాలని అధికారులకు, సిబ్బందికి మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు సూచించారు. సోమవారం పట్టణంలోని ఫిల్టర్‌బెడ్ వద్ద అధికారులు, సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు కలుషితమైతే అనేక రకాల సమస్యలు ఉత్పన్నమవుతాయని ఫలితంగా ప్రజలు అనారోగ్యాలకు గరయ్యే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. అదే విధంగా పట్టణంలోని ప్రతి విధిలో వీధిలైట్లు వెలగాల్సిందేనని వర్షాలు పడుతున్న నేపథ్యంలో కార్బన్ వచ్చి సమస్య ఏర్పడితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక కౌన్సిలర్ కొక్కు నాగేశ్వర్‌రావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దీపాదాస్ మున్షి పుట్టినరోజు వేడుకలు



**కామేపల్లి, జూలై 15 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇన్‌చార్జ్,మాజీ కేంద్ర మంత్రి దీపాదాస్ మున్షి 64వ,పుట్టినరోజు వేడుకలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు,కామేపల్లి జడ్పీటీసీ సభ్యుడు బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకు కట్ చేసిస్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బానోత్ నాగేంద్ర, చల్లా అభిలాష్‌రెడ్డి, శివకృష్ణ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## టేకులతండాలో అమ్మమాట

**కామేపల్లి, జూలై 15 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం టేకులతండా అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట - అంగన్వాడీ బాటను సోమవారం పండుగ వాతావరణంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా 2ప్లస్, త్రీ ప్లస్, ఫోర్ ప్లస్ పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరుతూ గ్రామపుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో అమ్మమాట - అంగన్వాడీ బాట కార్యక్రమం విశిష్టత, ప్రాధాన్యతను తల్లులు, గర్భిణీలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సపావట్ కిషన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా తాళ్లగూడెం అంగన్వాడీ కేంద్రంలో కూడా అమ్మమాట - అంగన్వాడీ బాట కార్యక్రమంను నిర్వహించారు.ప్రీస్కూల్‌కు పిల్లలను తల్లులు పంపించాలని,ఐసిడిఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూపర్‌వైజర్ వి.లలితమ్మ కోరారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు టి.తులసి,ఎల్.చిన్ని,అంగన్‌వాడి టీచర్ ప్రమీల,తల్లులు,గర్భిణీలు,పిల్లలు పాల్గొన్నారు.

## పంట కాలువ కాదు...ఇది వంతెనే



**నేలకొండపల్లి, జూలై 15 ప్రభాతవార్త:**

ఈ చిత్రాన్ని చూస్తే ఇదేదో పొలాలకు నీరు సరఫరా చేసే పంట కాలువ అనుకుంటే పొరపాటే. ఇది నేలకొండపల్లి గ్రామం వెలుపల శివాలయం వద్ద గల కత్తువ పైన గల నేలకొండపల్లి-ముజ్జుగూడెం గ్రామాల మద్యన గల వంతెన. గతంతో రెండు పర్యాయాలు రోడ్డు విస్తరణ పేరుతో తారు రోడ్డు మరమ్మత్తుతో రోడ్డుకు ఇరుప్రక్కల ఎత్తు పెంచారే కానీ, వంతెన ఎత్తును పెంచడంను సంభందిత అధికారులు విస్మరించారు. దీంతో వంతెనకు ఇరువైపులా రోడ్డు ఎత్తు పెరిగింది. అంతే, వంతెన ఎత్తు తగ్గింది. ఫలితంగా వర్షం నీరు ఎటుపోకుండా వంతెన పైననే నిల్చి పోయి పంట కాలువను తలపిస్తోంది. వంతెన పైన వర్షపు నీరు వరదగా నిల్వగా ఉండటంతో ఈ రహదారి పై వెళ్ళి వచ్చే వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా సంభందిత అధికారులు మేలుకుని వంతెన పైన వర్షం నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని ముజ్జుగూడెం, అనాసాగరం గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నేటి రాయల పర్యటనను జయప్రదం చేయండి

**నేలకొండపల్లి, జూలై 15 ప్రభాతవార్త:**



రాష్ట్ర గిడ్డంగుల సంస్ధ ఛైర్మన్‌గా రాయల నాగేశ్వరరావు పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి సారిగా ఈ నెల 16వ తేదీ ఉదయం 8గంటలకు నేలకొండపల్లి పర్యటనకు విచ్చేస్తున్నారని కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు తెలిపారు. సోమవారం నేలకొండపల్లి నందు విలేకరులతో బచ్చలకూరి నాగరాజు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా సరిహద్దులలోని పైనంపల్లి గ్రామంకు ఉదయం 8గంటలకు రాయల నాగేశ్వరరావు వస్తున్నారని ఆయన చెప్పారు. జిల్లా సరిహద్దుల లోని పైనంపల్లి గ్రామం వద్ద రాయల నాగేశ్వరరావుకు కాంగ్రేస్ శ్రేణులు ఘన ంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం, పైనంపల్లి గ్రామం నుంచి నేలకొండపల్లి వరకు భారీ ఎత్తున మోటార్ సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ ర్యాలీలో కాంగ్రేస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుభంద సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## కొరట్లగూడెంలో అంగన్‌వాడి బడిబాట ర్యాలీ



**నేలకొండపల్లి, జూలై 15 ప్రభాతవార్త:**

అమ్మ మాట అంగన్‌వాడి బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం కొరట్లగూడెం గ్రామం నందు అంగన్‌వాడి టీచర్ బచ్చలకూరి నిర్మల ఆధ్వర్యంలో పిల్లల తల్లులు ర్యాలీ నిర్వహించారు. చిన్నారులను అంగన్‌వాడి పాఠశాలలో చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు మోదుగు ఉమారాణి, బచ్చలకూరి రజిత, మోదుగు భవాని, బచ్చలకూరి కమలమ్మ, కనకం సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 18న కామేపల్లి సొసైటీ చైర్మన్ ఎన్నిక

కామేపల్లి, జూలై 15, ప్రభాతవార్త :

కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అద్యక్షుని ఎన్నిక ఈ నెల 18న నిర్వహించనున్నట్లు సీఈవో గాదె నాగయ్య సోమవారం తెలిపారు. ఉదయం 9గంటల నుండి ఎన్నిక ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. నామినేషన్ పత్రంల స్వీకరణ పరిశీలన, ఉపసంహరణ, ఎన్నిక, ఓట్ల లెక్కింపు ఎన్నిక ఫలితముల వివరాలు కొనసాగుతాయని తెలిపారు. కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో నిర్వహిస్తున్న ఎన్నిక కార్యక్రమంలో ఓటు హక్కు కలిగిన సభ్యులు పాల్గొనాలని కోరారు. నోటిఫికేషన్ కూడా జారీ అయినట్లు తెలిపారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన వివరములను నోటీస్ బోర్డుపై ప్రదర్శించడం జరిగిందన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## పాలేరు ప్రజలకు ఎల్లవేళ్లలా అండగా ఉంటా: కందాళ



**నేలకొండపల్లి, జూలై 15 ప్రభాతవార్త:**

పాలేరు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళ్ళలా అండగా ఉంటానని, తాను గెలిచినా, ఓడినా ఎల్లప్పుడు ప్రజలలోనే ఉంటానని, బిఆర్ఎస్ శ్రేణులు ఏమాత్రం అధైర్యపడవద్దని పాలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. సోమవారం రాజేశ్వరపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన బండారు వెంకయ్య చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు వెంకయ్య కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, రాజేశ్వరపురం ఎంపిటిసి మెంబర్ జటంగి చంద్రమ్మ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మరికంటి రేణుబాబు, మండల బిఆర్ఎస్ నాయకులు ఎస్‌కే.హుస్సేన్, జటంగి వెంకన్న, దండా రంగయ్య, బోనగిరి కిరణ్, ఏసు, పాల్గొన్నారు.

## పాఠశాలల పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయండి



**నేలకొండపల్లి, జూలై 15 ప్రభాతవార్త:**

అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు వివిద ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిడివో యర్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం సంభందిత అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఆయన చెప్పారు. పాఠశాలలో మంచినీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, మధ్యాహ్న భోజనం, కాంపౌండ్ వాల్ వంటి సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కారం చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంఇవో చలపతిరావు, సెర్ఫ్ మండల ఏపిఎం బి.అశోకరాణి, ఏఈ దేవేందర్, వివిద ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పది క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

**నేలకొండపల్లి, జూలై 15 ప్రభాతవార్త:**

అనాసాగరం గ్రామం నందు ఒకరి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన పది క్వింటాళ్ళ రేషన్ బియ్యంను సోమవారం నేలకొండపల్లి పోలీసులు పట్టుకున్నారు. ప్రభుత్వ రేషన్ బియ్యంను వేరొకరి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచారనే సమాచారం మేరకు నేలకొండపల్లి పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ రేషన్ బియ్యం నిల్వ చేసిన విషయంను పోలీసులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందచేసారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## అధికారులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశాలు

ఖమ్మం,జులై 15, ప్రభాతవార్త:

ప్రజావాణి పిర్యాదులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి వెను వెంటనే దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశించారు. ఎంతో దూరం నుంచి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తూ వస్తున్న బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు. స్వయంగా ఒక్కొక్కరి దరఖాస్తులను పరిశీలించి అప్పటికప్పుడే అధికారులకు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని పెండింగ్‌లో పెట్టవద్దని, వారం వారం



ఫిర్యాదులు పరిష్కరించి సంబంధిత అధికారులు ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో నివశిస్తున్న గోపోజు సురేష్ వికలాంగు కోటా కుటుంబ పోషణ, జీవనోపాది కొరకు కిరాణం షాపు పెట్టుకోవడం కోసం ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం కోరుతూ కలెక్టర్‌కు వినతి సమర్పించారు. అదే విధంగా గాదెగాని సునీత వికలాంగురాలు ఉపాధికోసం కిరాణషాపుకు అనుమతికి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు అందించారు. అట్టి వినతులను ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు పంపడం జరిగింది. కొణిజర్లమండలం గద్దలగూడెం తమ్మినేని సీతారాములు 2022-23 ఉప సర్పంచ్‌గా ఉన్న కాలంలో చేసిన పనులకు స్టేట్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధులు ఇప్పించమని సమర్పించిన దరఖాస్తుకు సంబందిత పంచాయితిరాజ్ అధికారులకు పంపడం జరిగింది. బోనకల్లు మండలం ఆళ్లపాడు రెవిన్యూ గ్రామ సర్వేనెం.338,339 చేబ్రోలు రాజగోపాలం, చేబ్రోలు కృష్ణయ్యలకు వారసత్వంగా సక్రమించిన భూమిని ప్రభుత్వ రికార్డులో నమోదు చేసి పట్టాదారు పాస్‌పుస్తకములు ఇప్పించవల్సిందిగా కోరుతూ వినతి సమర్పించారు. అలాగే బోనకల్లు మండలం పెద్ద బీరవల్లి రెవిన్యూ రికార్డులో ఉన్న సర్వేనెం.90/అ/1లో ఉన్న 29కుంటల భూమి తగాదాలను పరిష్కరించాలని సాదం శ్రీనివాసరావు కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఇట్టి వినతులను సంబంధిత రెవిన్యూ అధికారులకు పంపడం జరిగింది. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్

ఖమ్మం రూరల్, జులై 15, ప్రభాతవార్త:

తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఖమ్మం కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ సోమవారం సందర్శించారు. జల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ క్లాస్‌రూంలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. తాను ఐఎఎస్ స్థాయికి ఎదగడానికి పడిన కష్టాలను విద్యార్థులకు వివరించారు. చదువుతో పాటు ఆటల్లో కూడా ముందుండాలని కలెక్టర్ అన్నారు. ఒక్కసారి పరీక్షలో ఫెయిల్ అయిన మరోసారి ప్రయత్నించాలన్నారు. కష్టం వచ్చినప్పుడు ధైర్యం కోల్పోకుండా ఉండాలని ఆయన తెలిపారు. పాఠశాలకు కావాల్సిన మౌళిక సదుపాయాల గురించి కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాద్యాయులు డి.రాజేష్, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకను ప్రభుత్వాలు అధికారికంగా జరపాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఆదివాసీ సంఘాల కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో కుంజా శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివాసీ నాయకుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ .. ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని, ఆదివాసీ హక్కులను చట్టాలను కాలరాస్తున్నాయని మండిపడ్డారు. అదేవిదంగా ఆదివాసీ చట్టాలు హక్కులు సంవత్సరాలకు కనుమరుగు అవుతున్న తరుణంలో ఆగష్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఐక్యవేదికతో ఐక్యమై భారీగా ఉత్సవాలు జరుపుకోవాలని ఆదివాసీ ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ నెల 20వ తేదీన నడికుడిలోని వీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో అన్ని రాజకీయ పార్టీ ఆదివాసీ నాయకులతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం 9న జరిగే కార్యాచరణ ప్రణాళికపై ఇట్టి విషయంపై చర్చించుటకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, కావున అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆదివాసీ నాయకులు కొమరం దామోదర్‌రావు, కణితి రాముడు, సొందె మల్లుదొర, రేసు ఆదినారాయణమూర్తి, తెల్లం హరికృష్ణ, తునికి కామేష్‌రావు, కారం గోపాల్, బొర్రయ్య, నూప సతయ్య, మురళి, వీర్రాజు, ఎంపీపీ రేసులక్ష్మి, ఆదివాసీ నాయకురాలు వాగే రాజేశ్వరి, మిడియం జయ ఉన్నారు.

# సర్వజ్ఞలో ఉత్సాహంగా మాక్ పోలింగ్

ఖమ్మం, విద్యావిభాగం, జులై 15, ప్రభాతవార్త:




స్థానిక విడియోస్ కాలనీలో సర్వజ్ఞ స్కూల్లో పోలింగ్ ఉత్సాహంగా జరిగింది. పాఠశాల విద్యార్థి నాయకుడు, ఉప నాయకుడు తరగతి విద్యార్థి నాయకుడు, ఉప నాయకుడు, తరగతి విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి సర్వజ్ఞస్కూల్ యాజమాన్యం ఈ పోలింగ్ నిర్వహించారు. తొలుత ఎన్నికల కమీషనర్ నోటిఫికేషన్లను జారీ చేయడం, నామినేషన్లు వేయడం గుర్తులు కేటాయించడం ప్రచారం చేయడం ఓట్లు వేయడం, ఓట్ల లెక్కింపు, గెలుపొందిన వారు విజయోత్సవం చేయడం ఉల్లాసంగా నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ తీఉ విద్యార్థులను ఆకట్టుకున్నది. అనంతరం పాఠశాల డైరెక్టర్లు ఆర్.వి.నాగేంద్రకుమార్, ఆర్.వి.నీలిమ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడానికి ఈ మాక్ పోలింగ్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ఉపాద్యాయులు పాల్గొన్నారు.



# నిబద్ధతతో పని చేయాలి

## సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టం

మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, జులై 15 : ప్రతి ఒక్కరూ నిబద్ధత, అంకిత భావంతో పని చేయాలని సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం గొప్ప అదృష్టం అని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక జీఎం కార్యాలయం ఆవరణలో కారుణ్య నియామకాల్లో భాగంగా నలుగురు అభ్యర్థులకు సింగరేణి ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగంతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర ప్రగతికి దోహదపడాలని అన్నారు. తమ పిల్లల భవిష్యత్తు ముఖ్యమని భావించి ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లిదండ్రుల గొప్ప మనస్సును స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణ, రక్షణతో విధులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.శ్యాం సుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్యం సంఘం నాయకులు మేకల ఈశ్వర్, షాబుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ శ్రీచరిత తదితరులు పాల్గొన్నారు.

# పరిమళించిన మానవత్వం





-నిండు గర్భిణీకు పోలీసుల సాయం

-వాగులు, వంకలు దాటుతూ జడ్డీ కట్టి .. మూడు కిలోమీటర్ల అడవిలో నడక

-హాస్పిటల్‌కు తరలింపు .. తల్లీ, బిడ్డ క్షేమం ..

-శభాష్ పోలీసు అంటూ ఆదివాసీల ఆనందం

చర్ల, ప్రభాతవార్త :

చుట్టూ కారడవి, పొంగిపొర్లు తున్న వాగులు వంకలు ... ఎటు చూసినా అంధకారం .. అంతలో ఓ ఆదివాసీ మహిళ ప్రసవ వేదన రోజంతా పురిటినొప్పులతో ఏం చేయాలో పాలుపోనిస్థితి ... అంబులెన్స్ ఫోన్ చేసిన నిరుపయోగం వర్షం ఉధృతంగా కురుస్తుంది .. ఇక ఆ తల్లి ప్రసవ వేదన చెప్పలేని స్థితి .. కుటుంబసభ్యులకు ఏం చేయాలో తెలియని పరిస్థితి .. వారి మదిలో మెదిలిన ఆలోచన .. గర్భిణీ పరిస్థితిని పోలీసులకు తెలపడంతో ఆ తల్లిబిడ్డల పాలిట దేవుళ్లు అయ్యారు ఛత్తీస్‌ఘడ్ పోలీసులు ...

స్వాతంత్ర్యం సిద్ధించి 75 యేండ్లు. అయినా నేటికి ఆదివాసీలకు వైద్యం అందని ద్రాక్షలాగే మిగిలింది. దండకారణ్యంలో నివసించే ఆదివాసీల పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. ఎవరికైనా అనారోగ్యం వస్తే వారికి నేటికి జడ్డీనే అంబులెన్స్ ... ఛత్తీస్‌ఘడ్‌లోని రాయఘడ్ జిల్లా పోలీసులు మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచారు. కాపు పోలీసు స్టేషన్ పరిధిలోని పరేమర్ ఘుత్రుపర గ్రామంలో ఓ గర్భిణీ స్త్రీ పురిటి నొప్పులతో బాధపడుతుండగా .. ఆమె కుటుంబసభ్యులు అంబులెన్స్ కోసం అక్కడ 112 కాల్ చేశారు. వర్షాకాలం కావడంతో గ్రామానికి అంబులెన్స్ వచ్చే సౌకర్యం లేదు. కుటంబసభ్యులకు ఏ చెయ్యాలో తెలియని పరిస్థితిలో రోజంతా గర్భిణీ నొప్పులతో బాధపడుతూ కాలం గడిపింది. గ్రామస్తులు వైద్యశాఖ ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు తమ వాహనాల ద్వారా గ్రామానికి చేరుకునే ప్రయత్నం చేశారు. భారీ వర్షాల కారణంగా వాగులు పొంగి ప్రవహిస్తుండడంతో వారి ప్రయత్నం వృధా అయింది. అయినా ఆ తల్లి వేదనను అర్థం చేసుకున్న పోలీసులు కాలినడకన గ్రామానికి చేరుకుని జడ్డి కట్టి గర్భిణీ స్త్రీను అందులో కూర్చోబెట్టి వాగులు, వంకలు దాటుతూ మూడు కిలోమీటర్లు తమ భుజాలపై మోసుకుంటూ వచ్చి అక్కడ నుంచి తమ వాహనంలో తరలిస్తుండగానే ప్రసవించిన ఆమెను హుటాహుటిన హస్పిటల్‌కు తరలించి చికిత్సల అనంతరం తల్లి బిడ్డలను అదే జడ్డీ సహాయంతో గ్రామానికి చేర్చి వారి పాలిట ప్రాణదాతలయ్యారు రాయఘడ్ పోలీసులు. ఎప్పుడు విధుల్లో బిజీగా కాస్తా కటువుగా కనిపించే పోలీసులు ఓ నిండు గర్భిణీ పాలిట దేవుడిలా వచ్చి సాయం అందించిన తీరు చూసిన ఆదివాసీలు ఆనందంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు. నిండు గర్భిణీకు రాయఘడ్ పోలీసులు చేసిన సేవలకు పోలీసులు ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.